



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 261, పేజీలు - 09

ఆదివారం, డిసెంబర్ 31, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## గవర్నర్ మార్పుపై స్పందన

**- ఎంపీగా పోటీపై క్లారిటీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ వచ్చే ఏడాది జరిగే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఆమె స్వరాష్ట్రం అయిన తమిళనాడులోని తూత్తుకుడి సీటు నుంచి తిరిగి పోటీ చేసేందుకు ఆమె ప్రయత్నిస్తున్నట్లు, దీనికి బీజేపీ అధిష్టానం

6లో ▶

## మూసిన ప్రతి బడి తెరవండి

### మెగా డీఎస్సీ వేయండి

- విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి
- టీచర్ల పదోన్నతులు, బదిలీలలో ఇబ్బందులపై దృష్టి సారించాలని సూచన
- రాష్ట్రంలో బడిలేని గ్రామపంచాయతీ ఉండవద్దన్న సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలతో దూసుకుపోతోంది. అటు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరిస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు.. మరోవైపు నిరుద్యోగులపై కూడా దృష్టి సారించింది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే.. ఏళ్లుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఎస్సీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త వినిపించారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. టీచర్ల పదోన్నతులు, బదిలీల్లో ఇబ్బందులపై కూడా దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. సచివాలయంలో విద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందేనన్నారు. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువుకై ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలలను తెరిపించాలని ఆదేశించారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనని స్పష్టం

6లో ▶

## జనవరి 22న ఎవరూ అయోధ్యకు రావద్దు

**- దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి**



**అయోధ్య (ప్రశ్న న్యూస్)** అయోధ్యలో రామ మందిర నిర్మాణం మరికొన్ని రోజుల్లో పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే ఆలయ తుది దశ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం అయోధ్యలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా అయోధ్యలో పునరుద్ధరించిన రైల్వే జంక్షన్, కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్ట్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొన్ని రోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుందని.. ఆ ఘట్టం కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోందని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచన చేశారు. జనవరి 22 న అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని అంతా కోరుకుంటారని కానీ అది అందరికీ సాధ్యపడదని పేర్కొన్నారు. అందుకే జనవరి 22 వ

6లో ▶

## విద్యుత్ శాఖను పీకల్లోతు అప్పుల్లో ముంచారు

**- రూ.59 వేల కోట్లు పెండింగ్ ఉన్నాయన్న భట్టి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత ప్రభుత్వం ప్రతి శాఖను అప్పుల్లో ముంచిందని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ కొనుగోలు కోసం భారీగా అప్పులు చేసి వెళ్లారని మండిపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ కొనుగోలు కింద రూ.59,580 కోట్ల బకాయిలు పెండింగ్ ఉన్నాయన్నారు. శనివారం భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టును సందర్శించిన ఆయన, స్వయంగా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, యాదాద్రి పవర్ స్టేషన్ పెడుతున్నామంటూ భారీగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని భయంకరమైన స్థితికి తెచ్చారు. అందుకే అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి కొంత మేర వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఓ ప్రణాళిక, ముందుచూపుతో అడుగులు వేయాల్సి ఉంది. ప్రతి శాఖలోనూ తాజా పరిస్థితులపై సంబంధిత

6లో ▶

### చలాన్లపై రాయితీతో రూ. 29.45 కోట్లు వసూలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూలు చేసేందుకు రాయితీ ప్రకటించింది. దీంతో భారీ సంఖ్యలో వాహనదారులు జరిమానా చెల్లిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహనాల పెండింగ్ చలాన్లపై ఆఫర్ ప్రకటించడంతో పెద్ద ఎత్తున చలాన్ల క్లియరెన్స్ కొనసాగుతోంది. డిసెంబర్ 28 నుంచి డిసెంబర్ 30 (శనివారం) వరకు రాష్ట్ర వ్యాప్తంగా 33.81 లక్షల పెండింగ్ చలాన్లకు సంబంధించి జరిమానా చెల్లించారు. వీటి ద్వారా రూ. 29.45 కోట్లు వసూలు అయినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

6లో ▶

## జగన్ వైపు బీజేపీ, కాంగ్రెస్ చూపు

**- అక్కడ నెగ్గాలంటే ఏపీలో తగ్గాల్సిందే**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల వేళ కొత్త రాజకీయ సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. ఏపీలో తిరిగి అధికారం దక్కించుకొనేందుకు జగన్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇంఛార్జ్ ల మార్పుతో పాటుగా సామాజిక సమీకరణాలతో ప్రత్యర్థులకు చెక్ చెబుతున్నారు. పొత్తులతో జగన్ ను ఓడించేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అవుతున్నాయి. ఇదే సమయంలో అనూహ్యంగా జగన్ పార్టీ పార్లమెంట్ లోనూ కీలకంగా మారే పరిస్థితి కినిపిస్తోంది. ఈ లెక్కలే ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

**కొత్త వ్యూహాలు**

ఏపీలో ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఇటు జగన్ తనకు ఎవరితో పొత్తులు ఉండవని ప్రకటించారు. అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. టీడీపీ, జనసేన ఇప్పటికే పొత్తుతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. బీజేపీ తోనూ సంప్రదింపులు జరుగుతున్నాయి. బీజేపీ కలిసి వస్తుందని రెండు పార్టీలు అంచనా వేస్తున్నాయి. బీజేపీ నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. అటు బీజేపీ

6లో ▶

## రౌడీ పాలనకు టైం దగ్గర పడింది

**- 175 స్థానాలూ టీడీపీనే గెలుస్తుంది**



**కుప్పం (ప్రశ్న న్యూస్)** ఏపీలో 175 స్థానాలూ టీడీపీనే గెలుస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. కుప్పంలో మూడో రోజు బిజీగా పర్యటిస్తున్నారు. రామకుప్పం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు చంద్రబాబు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు టీడీపీవే అని ఆయన జోస్యం చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా ద్రోహులుగా మారారని, అందుకు కారణమైన సైకో పాలనకు బుద్ధి చెప్పాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని, ఏ ఒక్కరికి ఉద్యోగావకాశం కల్పించలేదని పేర్కొన్నారు చంద్రబాబు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను ఏ రోజు ఏ తప్పు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. "నాకు వయసు ఓ నంబర్ మాత్రమే. నా ఆలోచనలు 15 ఏళ్ల యువకుడిలా ఉంటాయి. వచ్చే 20 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తాను. కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యం. తప్పనిసరిగా సాధిస్తాం. హంద్రీనీవాలో నీళ్ళు పారించమంటే అవినీతి పారిస్తున్నారు. బటన్లు నొక్కి డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు.

6లో ▶

## గ్యారంటీలపై అనేక అనుమానాలు

**- 100 రోజుల తర్వాత రోడ్డెక్కుతామన్న కవిత**



**హనుమకొండ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తామని చెబుతున్న ఆరు గ్యారంటీలపై ఎన్నో సందేహాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం పింఛన్లు వస్తున్న 44 లక్షల మందికి రూ.4వేలకు పెంచి ఆ తర్వాత కొత్త దరఖాస్తులు తీసుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుల విషయంలో ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని ఆమె అన్నారు. అన్ని వివరాలు అడుగుతున్నారు కానీ బ్యాంక్ అకౌంట్ వివరాలు అడగట్లేదని అయోమయంలో ఉన్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ మళ్లీ అడుగుతారా? లేదా కాలయాపన చేసే ప్రయత్నం జరుగుతుందా అనే చర్చ ప్రజల్లో ఉందన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగించే వారికి ఫ్రీ కరెంట్ ఇస్తామని చెప్పారు కాబట్టి వచ్చే జనవరిలో కరెంటు బిల్లులు కట్టాలా? వద్దా? అనే చర్చ ప్రజల్లో జరుగుతుందని గుర్తు చేశారు. ఇదే కాకుండా జనాల్లో ఇంకా చాలా అనుమానా ఉన్నాయని అన్నారు. చాలా ఇండ్లలో మగవాళ్ల పేరు మీదనే గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని అలాంటి వాళ్లకు 500 గ్యాస్ సిలిండర్ వర్తిస్తుందా? లేదా? అని చాలామంది ప్రశ్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ భృతిపై ఫామ్‌లో అడగలేదని కూడా సందేహంలో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ మనోస్థైర్యాన్ని కోల్పోవద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. రాజకీయాల్లో ఎగుడుదిగుడులు

6లో ▶

## రైతు భరోసాపై అపోహలు వద్దు

**- ప్రజాపాలన దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు**

- అభయహస్తం' దరఖాస్తుల అమ్మకంపై సీఎం రేవంత్ ఆగ్రహం
- రైతుభరోసా, పింఛన్లపై సీఎం రేవంత్ కీలక ప్రకటన
- కీలక ఆదేశాలు జారీ, గందరగోళాలలపై స్పష్టత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల కోసం 'అభయహస్తం' దరఖాస్తుల అమ్మకాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 28 నుంచి గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో దరఖాస్తుల సరళి, స్వీకరణ విధానం, ప్రజల్లో స్పందన వంటి వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను బయట ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులకు స్పష్టం చేశారు. 'ప్రజాపాలన'

6లో ▶

## తెలంగాణలో కరోనా టెన్షన్

**- ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు పాజిటివ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. రోజురోజుకూ కొత్త కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఆరుగురు చిన్నారులకు కరోనా పాజిటివ్‌గా తేలింది. ఆరుగురు చిన్నారులు వరంగల్ పట్టణానికి చెందిన వారే అని తెలుస్తోంది. ఆరుగురు చిన్నారులు అస్వస్థతతో ఆస్పత్రిలో చేరారు. వారికి కరోనా లక్షణాలు ఉండటంతో కాకతీయ మెడికల్ కాలేజీలోని వైరాలజీ ల్యాబ్‌లో ఆర్టీపీసీఆర్ కోవిడ్ 19 పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో ఆరుగురు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెట్ డాక్టర్ చంద్రశేఖర్ శనివారం ధృవీకరించారు. ఎంజీఎం ఆస్పత్రిలోని ముందు జాగ్రత్తగా పీడియాట్రిక్ వార్డులో ఇప్పటికే 20 పడకలతో ప్రత్యేక కోవిడ్ వార్డు ఏర్పాటు చేశారు. ఆ వార్డులోనే ముగ్గురు చిన్నారులకు చికిత్స అందిస్తున్నారు. ఇటీవల నీలోఫర్ ఆస్పత్రిలోనూ ముగ్గురు చిన్నారులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. చిన్నపిల్లలు కూడా కరోనా బారిన పడుతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. దేశంలో కొత్త వేరియంట్ జేఎన్-1 వ్యాప్తి టెన్షన్ కలిగిస్తోంది. అసలే చలికాలం ఈసారి చలిగాలులు ఎక్కువగా ఉన్నాయి. దీంతో చాలా మంది జలుబు, దగ్గు, జర్వాలతో బాధపడుతున్నాయి. వీరిలో ఎవరిది కోవిడ్ ఉంది ఎవరిది సాధారణ జలుబు అని తెలుసుకోవడం కష్టంగా

6లో ▶

## తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి
### : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్) ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని, మన గురించి కష్టపడుతున్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, చదువుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకుమల్లాపూర్ డివిజన్ దత్తాత్రేయ నగర్ లోని శ్రీ చైతన్య ఒలంపిక్ ఆడ్ స్కూల్ కాలమానాన్ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ పెద్దింటి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానాన్ని ఆవిష్కరించారు. ఈ కార్త్యమానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని మన గురించి కష్టపడుతున్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని,చదువుతోపాటు క్రీడారంగంలో స్కూల్ కి పేరు తీసుకురావాలని, కష్టపడి చదివి మంచి ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులకు బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు ఉంటాయని, ఎల్లవేళలా ఎవరికి ఈ ఆపద వచ్చిన నేనున్నానని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పినట్టు వినాలని, భవిష్యత్తు తరానికి మనం ఆదర్శం కావాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సాయిరాం రెడ్డి, మౌనిక రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో జనవరి 3 నుంచి ప్రాతఃకాలసేవ ప్రారంభించబడుతున్నది

**- ఈ సేవా టికెట్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే ఇవ్వబడుతాయి - ప్రాతఃకాలసేవకు 5 టికెట్లు ఇవ్వబడుతాయి**

**- వేకువజామున జరిగే శ్రీస్వామివార్ల మహామంగళహారతి మరియు గర్భాలయ అభిషేకం**

**శ్రీఅమ్మవారి అంతరాలయంలో కుంకుమార్చన దర్శనానికి అనుమతించడం జరుగుతుంది**

శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలు ఆర్జితసేవలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జనవరి 3వ తేదీ నుంచి నూతనంగా ప్రాత:కాలసేవ ప్రారంభించబడుతున్నది. ఈ ప్రాత:కాలసేవలో దంపతులు లేదా ఒక్కరు పాల్గొనే అవకాశం కల్పించబడింది. ఈ సేవకు రూ. 25,116/-లు సేవారుసుముగా నిర్ణయించబడింది. సేవాకర్తలకు వేకువజామున జరిగే శ్రీస్వామివార్ల మహామంగళహారతి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. స్వామివారి అంతరాలయం నుంచి భక్తులు ఈ మంగళహారతిని దర్శించుకోవచ్చు. అదేవిధంగా సేవాకర్తల చేత శ్రీస్వామివారి గర్భాలయం నందు ప్రత్యేక పంచామృతాభిషేకం, శ్రీఅమ్మవారి అంతరాలయంలో కుంకుమార్చన జరిపించబడుతాయి. ఈ పూజల అనంతరం సేవాకర్తలకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలుగా కాటన్ పంచ, కాటన్ కండువా, కాటన్ చీర మరియు రవిక వస్త్రం అందజేయబడుతాయి. అలాగే 400 గ్రాముల బరువుగల 5 లడ్డు ప్రసాదాలు, శ్రీ స్వామివారి విభూతి, శ్రీ అమ్మవారి కుంకుమ, స్వామిఅమ్మవార్ల చిత్రపటం అందజేయబడుతాయి. భక్తులకు ఒక్కరోజు మల్లికార్జున సదనము నందు ఉచిత వసతి కల్పించబడుతుంది. కాగా



ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఉదయాస్తమానసేవకు మరియు ప్రాతః కాలసేవకు రెండింటికి కలిపి 6 టికెట్లు మాత్రమే ఇవ్వబడుతాయి. రోజుకు ఉదయాస్తమానసేవకు ఒక టికెట్టు మాత్రమే ఇవ్వబడగా, ప్రాతఃకాలసేవకు 5 టికెట్లు ఇవ్వబడుతాయి. ఇక సాయంకాలం నిర్వహించబడుతున్న ప్రదోషకాలసేవ యథావిధిగా కొనసాగుతుంది. ఈ సేవా టికెట్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే ఇవ్వబడుతాయి. దేవస్థానం /



దేవదాయశాఖ వెబ్ సైట్ www.srisalladevasthanam.org లేదా aptemples.ap.gov.in ద్వారా టికెట్లను పొందవచ్చు. అదేవిధంగా శ్రీశైలదేవస్థానం మొబైల్ యాప్ ద్వారా కూడా భక్తులు టికెట్లను పొందవచ్చును. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరుతున్నాము.

## ప్రజాపాలన దరఖాస్తు క్యాంపును తనిఖీ చేసిన ఆర్డిఓ రాజేంద్రప్రసాద్



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తులు ఉదయం ఏడు గంటలకు టీం లీడర్ ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మణ్ ప్రారంభించి ఇప్పటివరకు 80 కుటుంబాలు ఉన్న దాంట్లో 200 దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు తొందరగా చేస్తూ ఉన్నారు. ఏ రకమైన అవసరాలు ఉన్న అన్నిటి గురించి దరఖాస్తు తెల్ల పేపర్ మీద రాసిస్తే సరిపోతుంది ఈ కార్యక్రమం ఒకరోజు మాత్రమే అనుకోకుండా ఆగపడకుండా దరఖాస్తులు దొరకలేదని జిరాక్స్ గాని ఏ రకమైన వాటి జోలికి వెళ్లకుండా ఉండాలని మీకు ఎన్ని సరిపడా దరఖాస్తు ఫారాలు కావాలని అన్ని ఆఫీసర్లు ఇస్తారు. అని ఆయనఈ అభయాసం దరఖాస్తు లో మనకు ఏమేమి అవసరం ఉంటాయో వాటిపై టిక్కులు పెట్టి వాటికి సంబంధించిన పేపర్లు ఇస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్రప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్ని కార్యక్రమాలు ఎలాంటి అపోహలు ఉన్న తీరుస్తామని అన్నారు. ఏవో ప్రవీణ్ కుమార్ మిడియోతో మాట్లాడుతూ ఎన్ని దరఖాస్తులైనా తీసుకొని అర్హులైన వారికి అన్ని స్కీములు వర్తింపజేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఏవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ లలిత రాజేష్, ఏపిఎం సునీత, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌ను కలిసిన మాజీ డీఎస్పీ నళిని

**- ఎవరూ బాధపడొద్దు, సాయం చేయాలని రిక్వెస్ట్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ డీఎస్పీ నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఆమెకు తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో ఉన్న అడ్డంకులేంటని గతంలో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ప్రశ్నించారు. తిరిగి డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వలేకపోతే అదే స్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇచ్చే అంశంపైనా ఆలోచించాలని సూచించారు. అవసరమైతే తనను కలిసేందుకు నళినికి అవకాశం కల్పించాలని కూడా సీఎం అధికారులకు తెలిపారు. నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిశారు. నళిని మాత్రం తిరిగి ఉద్యోగంలో చేరేందుకు సుముఖంగా లేరు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తరవాత మాజీ డీఎస్పీ నళిని మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిని కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు తనకు ఉద్యోగం అవసరం లేదని స్పష్టం చేశారు. డబ్బు, భౌతిక ప్రపంచం నుంచి బయట పడ్డాను ఇప్పుడు తనది ఆధ్యాత్మిక మార్గమని తెలిపారు. వేద కేంద్రాలకు ప్రభుత్వ సహకారం అడిగాను సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే వేదం, యజ్ఞం పుస్తకాలు పూర్తి చేస్తున్నా. సనాతన ధర్మ ప్రచారానికి పనిచేస్తా గతంలో నేను, తోటి ఉద్యోగులు డిపార్ట్మెంట్‌లో ఎదుర్కొన్న సమస్యలపై సీఎంకు రిపోర్ట్ ఇచ్చానని తెలిపారు. తనలా ఎవరూ బాధపడవద్దన్నదే తన అభిప్రాయమన్నారు.

ఇప్పుడు బ్యూరొక్రసి మీద నమ్మకం పోయింది అందుకే ఆధ్యాత్మిక బాటలో నడుస్తున్నా నాకు జరిగిన అన్ని విషయాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాను. నా మనసుకు నచ్చిన సేవ చేస్తున్నాను. ఇన్నాళ్ల నా మనొవ్యధను ప్రభుత్వం గుర్తించినందుకు సంతోషంగా ఉందని నళిని తెలిపారు. గతంలో ఆమె రెండు సార్లు సోషల్ మీడియాలో స్పందించారు. జీవితంలో సర్వస్వం కోల్పోయిన తాను.. ఇప్పుడు మరో మార్గం ఎంచుకున్నానని దేవుడి దయ వల్ల నా జీవితంలోకి మహర్షి దయానంద సరస్వతి ప్రవేశించాడని చెప్పుకొచ్చారు. వేదమాత, యజ్ఞ దేవతలు నాలో తిరిగి ప్రాణం పోశారని అందుకే నేను నా జీవితాన్ని ఆ మహనీయుని చరణాలకు సమర్పించుకున్నానన్నారు. వేద ప్రచారకురాలిగా, వైదిక యజ్ఞ బ్రహ్మగా సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడమే నా ముందున్న కర్తవ్యం. ఉద్యోగం అవసరం లేదు కానీ ధర్మ ప్రచారానికి ఉపయోగ పడేలా ఏదైనా సహాయం చేస్తే స్వీకరిస్తానన్నారు. ఆ సాయం కోసం ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నళిని తెలంగాణ ఉద్యమ సమయంలో డీఎస్పీగా ఉన్నారు. ఉద్యమంలో భాగంగా ఉద్యమానికి రాజీనామా



చేశారు. తర్వాత రోశయ్య హయాంలో ఉద్యోగం ఇచ్చినా అనేక రకాల వేధింపులకు గురి కావడంతో రాజీనామా చేశారు. తర్వాత బీజేపీలో చేరారు కానీ.. రాజకీయంగా కూడా కలసి రాకపోవడంతో ఆమె అధ్యాత్మిక మార్గంలోకి వెళ్లారు. రేవంత్ సీఎం అయ్యాక ఉద్యమకారులందరూ ఆమెను గుర్తు చేసుకోవడంతో మళ్లీ వెలుగులోకి వచ్చారు. అధ్యాత్మక మార్గంలో ఉన్నట్లుగా అందరికీ వివరించారు.

## ప్రభుత్వ పథకాలు మీ ఇంటి ముందటికే



ధర్పల్లి (ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మద్రి తండాలో ప్రజాపాలనలో భాగంగా ఎంపీడీవో లక్ష్మణ పాల్గొన్నారు. మారుమూల ప్రాంతంలో కూడా కాంగ్రెస్ పథకాలు లబ్ధి పొందాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశం ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి మేము ఆఫీసులో ఉండేది ఆఫీసును మీ ఇంటి ముందటికి తీసుక వచ్చింది ప్రజా పాలన, అభయాహస్తం 6 గ్యారంటీలకు శ్రీకారం చుట్టి మీకు ఇచ్చిన ఫారంలో మీకున్న సమస్యలు మాత్రమే వివరించండి. ఇంకా ఏమైనా మీ సమస్యలు ఉంటే మాకు వైట్ పేపర్ మీద రాసిస్తే సమస్యలు తీర్చేలాగా ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంకు ఎంపీడీవో లక్ష్మణ్ టీం లీడర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వినోద, ఏవో ప్రవీణ్ కుమార్, డిటి ప్రవీణ్ కుమార్, సెక్రెటరీ సుభాషిణి, ఏపీవో వినోద, సర్పంచ్ గంగుబాయి ఉపసర్పంచ్ మోహన్, వార్డ్ మెంబర్ అనూష, మానవత్ సునీత, స్రవంతి, మీటియ సేవలాల్, చిన్ను భాయ్, గణపతి, తాండా నాయక్, గ్రామ కమిటీ శంకర్, సురేష్ తదితరులు

# తాగి డ్రైవింగ్ వద్దు - డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) న్యూఇయర్ వేడుకలంటే మందేయడం చిందేయడం. అంత వరకు ఆగితే పర్వాలేదు. మత్తులో రోడ్లపై తూగాలనుకుంటే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వేడుకలు చేసుకోవడంలో తప్పులేదన్న ఆయన గీత దాటితే మాత్రం తాటతీస్తామని చెప్పకనే చెప్పారు. ఎవరైనా పరిధులు దాటితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### రూల్స్ మీరకుండా ప్రోగ్రాములు ప్లాన్

ముఖ్యంగా పబ్స్, రెస్టారెంట్లు, ఈవెంట్ మేనేజర్లు రూల్స్ మీరకుండా ప్రోగ్రాములు ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏయే పరిమితుల్లో ఉండాలనేది ఇప్పటికే నోటీసులు ఇచ్చామని దాన్ని పక్కాగా ఫాలో కావాలని చెప్పారు. ఎంత సమయం వరకు ఈవెంట్స్ జరుపుకోచ్చు మ్యూజిక్ సిస్టమ్‌లో సౌండ్ ఎంత మేర ఉండాలి అనేది స్పష్టంగా చెప్పామని దాన్ని దాటొద్దని చెప్పారు. కాలనీల్లో పక్కవారికి ఇబ్బందిలేకండా ఉండాలని ఏవి అనుమతిస్తారు ఏవి అనుమతించరు అనేది చూసుకోవాలన్నారు. మద్యం ఎవరికి సరఫరా చేయాలో ఎవరికి ఇవ్వకూడదు అనేది పబ్స్, రెస్టారెంట్లు పాటించాలన్నారు. మైనర్లు వస్తే వారికి ఎట్టి పరిస్థితుల్లో మద్యం సరఫరా చేయడానికి వీల్లేదన్నారు సీపీ శ్రీనివాస్‌రెడ్డి. ఇక డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు తావు ఉండకూడదని గట్టిగా హెచ్చరించారు. డ్రగ్స్ సప్లయి చేస్తున్నట్టు తెలిస్తే పెద్ద నేరంలో భాగస్వాములు అయినట్టే అని అన్నారు. ఆ నేరంలో ఒక్కసారి ఇరుక్కుంటే బయటకురావడం కుదరదని చెప్పారు. ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని పబ్బులు, రెస్టారెంట్లు కూడా మూసేసుకునే పరిస్థితులు వస్తాయన్నారు. దయచేసి వీటికి ఆస్కారం ఇవ్వకుండా అందరూ పరిమితుల్లో ఉండి న్యూఇయర్‌ను ఆహ్వానిస్తే సంతోషంగా ఉంటుందని చెప్పారు.

### మందు తాగని ఫ్రెండ్స్ ను వెంట తీసుకెళ్లండి

మరోవైపు రోడ్ల మీద తిరిగే యువతి, యువకులకు కూడా ఆయన హెచ్చరించారు. బైకులు, కార్లలో వెళ్లేవారు తాగి వాహనాలు నడపొద్దని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాహనం నడిపేందుకు డ్రింక్ చేయని స్నేహితులను ఎవరినైనా వెంట తెచ్చుకోవాలని సూచించారు. తాగని వారు మాత్రమే రిటర్న్ వెళ్లేటప్పుడు డ్రైవింగ్ చేయాలన్నారు. రూల్స్ పాటించకుండా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే మీకే ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి. రెస్టారెంట్లు, పబ్బుల వాళ్లు కూడా ఇది గమనించుకోవాలన్నారు. గ్రూప్‌గా వచ్చిన తాగిన వాళ్లు ఎలా వెళ్తున్నారు అనేది చూసుకోవాలన్నారు. ఆ గ్రూప్‌లో తాగని వారు ఉంటే వారే వాహనం డ్రైవ్ చేసేలా చూడలన్నారు. లేదంటే డ్రైవింగ్ కోసం ఒకరిని ఏర్పాటు చేయాలని పబ్‌లు, రెస్టారెంట్ నిర్వాహకులకు సూచించారు.

### డ్రగ్స్ మీద రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ

న్యూ ఇయర్ వేడుకల వేళ డ్రగ్స్ సప్లయ్ చేస్తే మాత్రం మొదటికే మోసం వస్తుందని హెచ్చరించారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి. అంతేకాదు డ్రగ్స్ మీద రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని అందులో భాగంగా పాత కేసులు కూడా



రివ్యూ చేస్తామని స్పష్టం చేశారు. డ్రగ్స్ సప్లయర్స్ చైన్ మొత్తాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ సిటీలో డ్రగ్స్ లేకుండా చేసే విధంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. అందుకు ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు.

న్యూ ఇయర్ 2024ను అందరూ సంతోషంగా అహ్లాదంగా ఆహ్వానించాలని సూచించారు. యువతీ యువకులు, చదువకునే వాళ్లకు ఏమవుతుందిలే అని నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అలా చేస్తే భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురవుతాయని చెప్పారు. క్షణికావేశంలో చేసే తప్పులకు భవిష్యత్ మొత్తం బాధపడాల్సి వస్తుందన్నారు. కనుక జాగ్రత్తగా నిబంధనలకు లోబడి వేడుకలు చేసుకుంటే ఎవరికీ ఇబ్బందులు ఉండవని చెప్పారు. అందుకే పరిమితులకు లోబడి వేడుకలు జరుపుకోవాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గిగ్ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్

**- రూ.5 లక్షల లబ్ధి, జీవో జారీ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. గత వారం గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సరిగ్గా వారానికి తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తూ శనివారం నాడు (డిసెంబర్ 30న) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ప్రజాపాలన గ్రామ సభల్లో గిగ్ వర్కర్లు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం వారికి సూచించింది. తెలంగాణ ప్రభుత్వం తమకు ప్రమాద బీమా కల్పిస్తూ జీవో జారీ చేయడంపై గిగ్ వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఫుడ్ డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు రూ.5 లక్షల మేర యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని డిసెంబర్ 23న నాంపల్లిలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. సరిగ్గా వారానికి గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవో జారీ చేశారు.

### వారికి యాక్సిడెంటల్ పాలసీ..

క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల రూ.5 లక్షల యాక్సిడెంటల్ పాలసీ ప్రకటించారు. దాంతో పాటు వీరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. టీ హబ్ ద్వారా ఒక యాప్ అదేవిధంగా క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా టీ హబ్ ద్వారా ఒక యాప్ ను అందుబాటులోకి తీసుకువస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

గత శనివారం (డిసెంబర్ 23న) నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలవరీ బాయ్ లు, ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకోవడానికి నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన.. వారు లేవనెత్తిన అంశాలనుం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అసంఘటిత కార్మికుల ఉపాధి, సామాజిక భద్రతకు చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆ క్రమంలో విధాన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందుకోసం రాజస్థాన్ లో చేసిన చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమర్థవంతమైన చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. సామాజిక రక్షణ కల్పించడంలో మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# ప్రజాపాలన కేంద్రాన్ని

## పరిశీలించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని వార్డ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని,అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడలని, దరఖాస్తు చేసే ప్రతి ఒక్కరు తమ డివిజన్లలో ఏర్పాటుచేసిన కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ల లో కావలసిన పథకానికి సంబంధించినవి దరఖాస్తు ద్వారా అక్కడికక్కడే అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని సూచించారు.ఇందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన 28.12.23 నుండి 06.1.24 వరకు నిర్వహించడం జరుగుతుంది అని, దీనిలో భాగంగా పథకాలైన మహాలక్ష్మి(గ్యాస్ సిలెండర్-500 కాగా 2500 నగదు గృహ జ్యోతి, 200 యూనిట్ల కరెంటు రాయితీ, ఇందిరమ్మ ఇల్లు, చేయూత ఫించన్లు వంటి పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకునే వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒకే దరఖాస్తు ద్వారా తమ యొక్క పథకమును అప్లై చేసుకుని మీ యొక్క స్థానిక ప్రాంతాల్లో నియమించబడిన కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు.అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిపించాలని, మంచినీరు అందించాలని శాంతి భద్రతలు విషయంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడలసిన బాధ్యత మన అందరి పై ఉంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రతి డివిజన్ కి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగినది అని ,స్రీలకు ,పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది అని ,అవసరమైతే జనాభా ప్రాతిపదికన ఎక్కువ జనసాంద్రత ఉన్న చోట మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.అందరి సమిష్టి కృషితో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ ,రమేష్, నిరంజన్ ,కటిక రవి,సంగారెడ్డి, కాలనీ వాసులు, కార్యకర్తలు సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో గణేష్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో శుక్రవారం శనివారం నాడు ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమర్పించరు ఆరు గ్యారంటీలు , మహాలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితరుల పథకాలను కోసం ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు , మరియు మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు, రెండు దాఫాలుగా దరఖాస్తులు లబ్ధిదారులు తమ దరఖాస్తులను అధికారులకు అందజేశారు అర్జిదారులు గమనించాల్సిన విషయం ఏమిటంటే డిసెంబర్ 29 నుండి జనవరి 6 వరకు ఈ ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని అందువలన ఎవరు అధైర్య పడకుండా తమ అర్జీలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇవ్వవలసిందిగా కోరారు తదుపరి కిష్టాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఈ పథకాలు చేరడం కోసం మావంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు వారు తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదావరి, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏఈ ఇర్ఫాన్ , ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మమత, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి అంగన్వాడి టీచర్లు శ్రీమతమ్మ శోభ , ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్బంగా నిర్వహించే చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.డెవలప్మెంట్ కమీషనర్, హ్యాండ్లూమ్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆధ్వర్యం లో విచ్చేసిన చేనేత హస్తకళా కళాకారులూ ఉదయం నుండి రాత్రి వరకు



శిల్పారామం ఆవరణంలో కొలువుతీరి ఉంటారు. భారతదేశం లో వివిధ రాష్ట్రాలకి చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.ఈరోజు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ సౌజన్యం తో రాజస్థాన్ కి చెందిన కిరణ్ బృందం చక్రి నృత్యం, తమిళనాడు రాష్ట్రానికి చెందిన జానపద నృత్యం కర్గం,కావడి తప్పటం అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నవి. డాక్టర్ వనజ ఉదయ్ శిష్య బృందం, కరుణ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన కలకత్తా నుండి విచ్చేసిన డాక్టర్ దెబీజాని ఛటర్జీ బృందం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించింది.

## సునీత రెడ్డి గెలుపుతో శ్రీ ఏడుపాయల అమ్మవారి సన్నిధిలో మొక్కు తీర్చుకున్న తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మాధవి శ్రీశైలం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఇటీవల్లి జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మాధవి శ్రీశైలం తమ మొక్కును శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులు పార్థివ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు సునీత లక్ష్మారెడ్డి విజయం సాధిస్తే 101 కొబ్బరికాయలు కొడుతామని మొక్కును గ్రామ ప్రజలతో కలిసి మొక్కును చెల్లించుకున్న తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మాధవి శ్రీశైలం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని మరియు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు సునీత లక్ష్మారెడ్డిని దీవించి అసెంబ్లీకి పంపిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాధవి శ్రీశైలం,ఉప సర్పంచ్ సత్తెమ్మ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య రైతు సమన్వయ కోఆర్డినేటర్ అంబాజీరావు..మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, రంగంపేట సొసైటీ డైరెక్టర్ గంగయ్య,వార్డ్ మెంబర్లు ఆరే రవీందర్, యదగిరి.. చంద్రయ్య ,ఆరే దిగంబర్, చంద్రప్ప, హనుమప్ప,వీరేందర్, నర్సింలు, ఆంజనేయులు, శేఖయ, లక్ష్మయ్య, సంగమేశ్వర్, లిగం ,కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తుల స్వీకరణ లో ప్రజలకు

## తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) శనివారం నాడు మెదక్ పట్టణం లో ని 12 వ వార్డ్ పరిధి లో ప్రజాపాలన మూడవ రోజు ద్వారకా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ధరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు, ధరఖాస్తులు రిజిస్టర్ లలో ఏ విధంగా నమోదు చేస్తున్నారు పరిశీలించి సూచనలు చేశారు.ప్రతి ధరఖాస్తు కు తప్పని సరిగా రసీదు అంద చేయాలని ఆదేశించారు ప్రజాపాలన కార్యక్రమాలలో తగినన్ని కౌంటర్ల ఏర్పాట్లతో ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకుంటారని, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జీరాక్సులు, ఒక ఫోటో దరఖాస్తుకు జోడించాలని, ప్రజల ముంగిటిలోనికి, ప్రజల మధ్యకు వచ్చి ప్రజలకు అవసరమున్న పథకాలను అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని పేర్కొన్నారు .ప్రజాపాలన అర్జీలు వచ్చే నెల 06-జనవరి- 2024 వరకు అన్ని ప్రభుత్వ పనిదినములలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు . దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడం తో పాటు వారికి సహకారాన్ని అందించాలని సూచించారు. దరఖాస్తు కేంద్రాల వద్ద దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేయాలని,షామియానా,త్రాగు నీరు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు దరఖాస్తులు అందు బాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ మహేష్ , డి టి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు పాకిన గంజాయి

**చాకచక్యంగా పట్టుకున్న వాజేడు పోలీసులు**

**మూడు కేజీల 700 గ్రాముల గంజాయి స్వాధీనం**

**ఐదుగురు పరార్ 9 మంది అరెస్ట్**



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వాజేడు మండలంలో మత్తు కారణంగా చిత్తవుతున్న యువతను గమనించిన వాజేడు పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని జగన్నాధపురం వై జంక్షన్ వద్ద ముమ్మర తనిఖీలు చేపడుతూ అణువణువునా జల్లెడ పడుతుండగా వెంకటాపురం నుండి వాజేడు వైపు వస్తున్న వాహనాన్ని వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు తన సిబ్బందితో వాహనాన్ని ఆపి తనిఖీ నిర్వహిస్తుండగా వెంకటాపురం నుండి జగన్నాధపురం వైపు ఒక కారు నాలుగు బైకులు వస్తుండగా ఎస్సై వెంకటేశ్వరరావు తన సిబ్బందితో ఒక కారు నాలుగు బైకులను ఆపి తనిఖీ చేయగా కారు టీఎస్19%వ%9657 గల కారు%ఖజూ20ఖఎ1260 ఖజూ36ఎ%4414 నెంబర్లు గల రెండు బైకులు ఆగగా వెనక వస్తున్న మరో రెండు బైకులపై వస్తున్న మరో ఐదు మంది ఇది గమనించి బండ్లు ఆపకుండా తప్పించుకొని పారిపోయినారు ఆపిన వాహనాలలో గల కారుని తనిఖీ చేయగా అందులో ఐదుగురు వ్యక్తులు తడబడుతూ సమాధానం చెప్పడంతో డిక్కీ ఓపెన్ చేసి చూడగా డిక్కీలో బ్రౌన్ కలర్ వేసిన ప్యాకెట్ ఒకటి ఉండటంతో దానిని చూపిస్తూ అందులో ఉన్న వారిని గట్టిగా ప్రశ్నించగా గంజాయి అని చెప్పడంతో వెంటనే రెండు బైకుల మీద ఉన్న వ్యక్తులను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయగా వారి వద్ద కూడా రెండు ప్యాకెట్ల గంజాయి లభించింది వెంటనే కారులోని ఐదుగురిని రెండు బైకుల మీది నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా ఈ తొమ్మిది మందితో పాటు పారిపోయిన రెండు బైకుల మీద ఐదుగురు కలిపి మొత్తం 14 మందికి గంజాయి తాగే అలవాటు ఉందని అది త్రాగుట ద్వారా అందరూ స్నేహితులుము అయ్యారని రాబోయే డిసెంబర్ 31 నాడు గంజాయి తాగుతూ ఎంజాయ్ చేద్దామని కొంత ఎక్కువ ధరకు అమ్ముకుందామని డబ్బు జమ చేసుకొని ఉదయం ఒడిస్సా రాష్ట్రంలోని కలిమెల గ్రామంలోకి వెళ్లి నాలుగు కేజీల గంజాయి కొనుక్కొని వస్తున్న క్రమంలో వై జంక్షన్ వద్ద పట్టుబడినారు పట్టుబడిన 9 మందిని అరెస్టు చేసి వారు వినియోగించిన కారు రెండు బైకులను చీజ్ చేసినాము కారు విలువ మూడు లక్షలు రెండు బైకుల విలువ 50,000 గంజాయి విలువ 93000 మొత్తం విలువ 4,43,000గా నిర్ధారించ బడినదని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు స్థానిక మీడియాకు తెలియజేసినారు.

# మత రాజకీయాలు దేశానికి ప్రమాదం.

**- రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పిన**
**6 గ్యారంటీ పటిష్టంగా అమలు చేయాలి.**
**- మెదక్ జిల్లాలో ఆధార్ సెంటర్లు పెంచాలి.**
**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు.**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) దేశంలో బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ రాజకీయంగా లబ్ధి చేసుకోవాలని చూస్తుందని, ఈ విధానం దేశానికే ప్రమాదం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం నాడు సీపీఎం మెదక్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం కేవల్ కిషన్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సీపీఎం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత పరమైన విధానాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం నిర్వహించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మొన్న జరిగిన అయొధ్యనే ఉదాహరణ అని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వమే ప్రారంభించడం అనేది లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణకు పూర్తి వ్యతిరేకం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చిన 6గ్యారంటీ పటిష్టంగా అమలుచేయాలని, గత 3రోజులుగా గ్రామాలలో తీసుకుంటున్న దరఖాస్తులో చాలా గందరగోళం ఉన్నదని గుర్తుచేశారు. ఎ అధికారిని అడిగిన పూర్తి విధివిధానాలు వారికే తెలియదు అనిచెప్పడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ప్రజలకు సంబంధిన ధరఖస్తులు తీసుకున్న ఎంతలోపు వారీ దరఖాస్తు పరిశీలించి అమలు చేస్తారో స్పష్టత లేదన్నారు. గ్రామాలలో అనేక మంది ప్రజలకు అవగాహన లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి ప్రభుత్వం నుండి స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రతి దానికి ఆధార్ కార్డు కచ్చితంగా కావాలని ప్రభుత్వం చెబుతున్న అందులో ఎదైనా తప్పిదాలు జరిగిఉంటే కరెక్షన్ చేసుకోవాలని చూస్తే నెలల తరబడి తిరగాల్సి వస్తుందన్నారు. జిల్లాలో కచ్చితంగా కరెక్షన్స్ కోసం ఆధార్ సెంటర్లు జిల్లాలో పెంచడంతో చిన్న పిల్లలకి బయోమెట్రిక్, ఆధార్ కార్డు కు పోన్ నంబర్ లింక్, చిరునామా మార్చుకునే వారికి ఉపయోగకరంగా ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, జిల్లా కార్యద్శివర్గ సభ్యులు నర్సమ్మ, మహేందర్ రెడ్డి, మల్లేశం, బస్వరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, సంతోష్, సర్దార్, బగయ్య, నాయకులు బలమని, లచ్చాగౌడ్, బాబు, అజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీడబ్ల్యు స్కీమ్,

## అగ్నిమాపక కేంద్రాన్ని పునరుద్ధరించండి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) నియోజక వర్గంలోని బీర్ పూర్, రాయికల్ సీ పీ డ బ్ల్యు స్కీమ్ లు పునరుద్ధరించడం తో పాటు రాయికల్ మండల కేంద్రంలో అగ్ని మాపక కేంద్రాన్ని పునరుద్ధరించేందుకు రు.5 కోట్లు నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. 2004-2009 మధ్యకాలంలో జగిత్యాల రాయికల్ బీర్పూర్ ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతానికి శుద్ధి చేసిన నీరు సరఫరా చేసేందుకు సిపిడబ్ల్యూ స్కీం ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ తో ఇంటింటికి తాగునీరు అందిస్తామని అప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధిచేసిన నీరు సరఫరా చేసే సిపిడబ్ల్యూ స్కీం లను మూసివేశారన్నారు.ఇటు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేయకపోవడంతో, అటు సిపిడబ్ల్యు స్కీమ్ మూసివేయడంతో ప్రజలు తాగునీటి కోసం డబ్బా నీళ్లు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దశాబ్ద కాలంగా సిపి డబ్ల్యూ స్కీం నిలిచిపోవడంతో యంత్ర సామాగ్రి ఫిల్టర్ బెడ్లు అన్ని మూలనపడ్డాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందించేందుకు మూసివేయబడిన సిపిడబ్ల్యూ స్కీములు పునరుద్ధరనకు జగిత్యాల మండలం 150 లక్షలు రాయికల్ మండలం 150 లక్షలు బీర్పూర్ మండలం 190 లక్షలు అవసరమవుతాయని ప్రాథమిక అంచనాలు రూపొందించామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి వివరించారు. గతంలో రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రంతో రాయికల్ బీర్పూర్ సారంగాపూర్ మల్లాపూర్ తదితర మండలాల్లో అగ్నిమాపక ప్రమాదాలను నియంత్రించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. రాయికల్ అగ్ని మాపక కేంద్రాన్ని నిలిపి వేయడం తో జగిత్యాల అగ్నిమాపక కేంద్రానికి 40 - 50 కిలోమీటర్ల పరిధిలో విస్తరించబడిన గ్రామాల్లో ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు జగిత్యాల అగ్నిమాపక కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కావలసిన అన్ని సదుపాయాలు ఉండడంతో పాటు స్థానికులు కూడా సహకరిస్తారని, రాబోయే వేసవిలో అగ్ని ప్రమాదాల నుండి నివారణకు తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో సిపిడబ్ల్యూ స్కీం పునరుద్ధరించేందుకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేయడంతో పాటు రాయికల్ లో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ తెలిపారు.

## శ్రీశైల క్షేత్రం లో అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి, జి. కస్తూరి , విశాఖపట్నం వాస్తవ్యులు 1,00,000/- విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు టీ. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## ఏడుచర్లపల్లి పంచాయతీలో

# ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ





వాజేడు (ప్రశ్న న్యూస్) వాజేడు మండలం ఏడుచర్లపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రజలకు చేరవేయాలని ఉద్దేశంతో దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల తాసిల్దార్ శ్రీనివాసు ఆర్ ఐ కీసరి రాజు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కోటిరెడ్డి ఏ ఎన్ ఎం లు.ఆశ కార్యకర్తలు విద్యుత్ శాఖ నుండి ఏడుచర్లపల్లి లైన్మెన్ ఎల్లయ్య వెలుగు ఆఫీస్ సీసీలు అంగన్వాడి టీచర్స్ ఆశా కార్యకర్తలు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు మొత్తం ఐదు ఆరు కౌంటర్లుగా ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు తో ప్రజా పాలన దరఖాస్తులు ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా గ్రామసభలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి. వాజేడు మండలం నుండి వివిధ శాఖల అధికారులు మరియు ఏడుచర్లపల్లి పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ వాసం మల్లేశ్వరి ఉప సర్పంచ్ అంకెన బోయిన నరసింహారావు వాసం ఆదినారాయణ మరియు పంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# క్షయ నిర్ధారణ పరీక్షలపై సమీక్షించిన రాష్ట్ర బృందం







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత పరిశీలనలో భాగంగా రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రం సభ్యుల బృందం జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు భార్గవి జిల్లా కేంద్రంలోని సిబినాట్, ట్రునాట్ కేంద్రాలలో చేయు పరీక్షలను పరిశీలిస్తు అక్కడ పనిచేస్తున్న లాబ్ టెక్నిషియన్ల పనితీరుపై సమీక్షించారు. ఇక మరోక బృందం రవికుమార్ సంతోజు, రాధిక మర్పల్లి, పెద్దేముల్, తాండూర్, కొడంగల్, లోని ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి అక్కడ జరుగుచున్న క్షయనిర్ధారణ పరీక్ష నాణ్యత, అక్కడి పనిచేస్తున్న సిబ్బంది పనితీరును పరీక్షించారు. అలాగే క్షయ నిర్ధారణ పరీక్షలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ విభాగం అధికారి డాక్టర్.రవీంద్ర యాదవ్, సీనియర్ టీబి ల్యాబ్ సూపర్ వైజర్ నవీన్, అరుణ్, రాజేందర్, కోఅర్డినేటర్ హైదర్, మధుశీల, అలవేణి, గిరిరాజ్, సంతోష్ కుమార్, ప్రభు, అంబిక, బి.కరుణాకర్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థి భవితవ్యాన్ని మార్చే ఈ పుస్తకాన్ని

# ప్రభుత్వం ప్రతి విద్యార్థికి అందించాలి

### - ఎజాస్ అహ్మద్





సిద్దిపేట (ప్రశ్న న్యూస్) అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే అను పుస్తకం 150 సార్లకు పైగా అచ్చు వేయబడ్డ పుస్తకం. 1994 నుండి చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ రెండు రాష్ట్రాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు, టీచర్లకు, గ్రూప్స్ రాసే యువతకు, రాత మీద ఆసక్తి ఉండే ప్రతి ఒక్కరికి రాత మార్చుకునే చిట్కాలు నేర్పి లక్షల మంది విద్యార్థుల రాత మార్చారు, మారుస్తూనే ఉన్నారు. తొందరగా రాతమారే విధంగా ట్రేసింగ్ పద్ధతి ద్వారా పుస్తకాన్ని రూపొందించి వేలాది మందికి అందించారు. మిత్రులు దేశపతి శ్రీనివాస్ శర్మ గతంలో నిర్వహించిన సంగీత ఉత్సవాలలో వరంగల్ కు చెందిన స్వర్గీయ పరమ పూజ్య శివానందమూర్తి (ఐఏఎస్) ఆర్థిక సహాయంతో మొట్టమొదటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ పుస్తకం మీద స్వర్గీయ ప్రముఖ గాయకులు బాలసుబ్రమణ్యం మొదటి సంతకం చేసి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రులు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ చేతికి కూడా ఈ పుస్తకం అందించడం జరిగింది. దీంతో ఈ పుస్తకానికి విశేష ఆదరణ లభించింది. వార్త పత్రికల్లో వచ్చిన వార్తలను చూసి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ కిషన్ ఎజాస్ అహ్మద్ కు కీర్తి పురస్కారం కూడా ఇవ్వడం జరిగింది. ఐపీఎస్ ప్రవీన్ కుమార్ డిఫెరెంట్ స్ట్రోక్స్ సంస్థ ద్వారా రాష్ట్రంలోని అన్ని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఈ పుస్తకాన్ని అందించి అందరి రాత మార్చారు. ప్రైవేట్ యాజమాన్యాలు, ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వందల పాఠశాలల్లో ఈ పుస్తకం పిల్లలచే కొనిపించి మూడు భాషల్లోతెలుగు, హిందీ, ఆంగ్లంలో రాత మార్చుకునేలా చేశారు. గజ్వేల్ లోని జీడీఆర్, సాయి జీడీఆర్, సెయింట్ మేరీ, వివేకానంద ములుగు, పెద్దగుండవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెమ్ టూర్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల ములుగు, సీవీ రామన్ పాఠశాల హుస్నాబాద్, కేరళ పబ్లిక్ స్కూల్ హుస్నాబాద్, ప్రభుత్వ పాఠశాల కాసులాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకోడూరు, కొండపాక ప్రభుత్వ పాఠశాల ఇలా వందల పాఠశాలల్లో ఈ పుస్తకం తెప్పించుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని పాఠశాలలకు ఈ పుస్తకం అందిస్తే మూడు భాషల్లో అందరి విద్యార్థుల రాత మారిపోతుంది. తెలంగాణలోని ప్రతీ విద్యార్థి అందంగా రాయాలనేదే ఎజాస్ అహ్మద్ కోరిక. సిరిసిల్ల జిల్లాలోని 50 కి పైగా ప్రభుత్వ పాఠశాలలో భారతి ఫౌండేషన్ ద్వారా చేతిరాత తరగతులు నిర్వహించడం జరిగింది. పుస్తకాలు మాత్రం ఇవ్వలేదు. ఒకవేళ అందరికీ ఇస్తే అన్ని స్కూళ్ల విద్యార్థుల రాత మూడు భాషల్లో ఒకే రకంగా ఉంటుంది. రాత భవిష్య నిర్ణేత, చేతిరాత మారితే బతుకంతా మారిపోతుంది. ఎన్ని తెలివితేటలున్నా ఎంత చురుకుదనం ఉన్నా చేతిరాత బాగా లేకపోతే విద్యార్థి పరీక్షల్లో గట్టెక్కడం కష్టమే. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ఈ పుస్తకాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులకు అందించేలాగా ప్రభుత్వం చొరవ చూపాలని ఎజాస్ కోరుతున్నారు. డీఈవోలు, డిప్యూటీ ఈవోలు ఎంఈఓలతో దీనిని పరిశీలించి, దీని ఆదరణ తెలుసుకొని విద్యాశాఖ ద్వారా గానీ, ఎస్సీఈఆర్టీ ద్వారా గానీ ఈ పుస్తకాన్ని విద్యార్థులకు అందించడం తప్పనిసరి అంటున్నారు. చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

### - ఏసిపి కిరణ్ కుమార్




సిరికొండ(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి కిరణ్ కుమార్ పాల్గోన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఏసీపీ ఎం. కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫస్ట్ చేస్తూ చేసిన గౌరవ వందనాన్ని ఏసీపీ స్వీకరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించి స్పోర్ట్ లలో గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ , పథకాలను అందించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలలో రాణించాలని ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో శ్రమించాలని చదువులలో క్రీడలలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా సమయం వృధా చేయకుండా కృషి పట్టుదలతో పోరాడి విజయాలను సాధించావచ్చని అన్నారు. లక్ష్య చేదనలో విద్యార్థులకు ఎలాంటి సందేహాలు వచ్చిన తల్లిదండ్రులను గాని ఉపాధ్యాయులను గాని నివృత్తి చేసుకోవడంతో ఉన్నత స్థాయికి చేరడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి విద్యార్థులను చదివిస్తారని వారి ఆశయాలను విద్యార్థులు సాకారం చేయడానికి కృషి చేయాలని అన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమాజంలో ఉన్న వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలనేది నేర్చుకోవడం అతి ముఖ్యమైనదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య, ధర్పల్లి సిఐ సైదా, సిరికొండ ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వెంకట్ రెడ్డి నగర్ లో మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం వెంకట్ రావు గురు స్వామి నిర్వహించారు. పూజారి ఆచార్య ఆత్రేయ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్య,అయ్యప్ప స్వామి కి అర్చన,అభిషేకాల తో, అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మణికంఠ సేవా సమితి చైర్మన్ బాలరాజు, వైస్ చైర్మన్ ముత్యమాచారి వడ్ల, భువనగిరి శ్రీనివాస్ గుప్త, మణికంఠ సేవా సమితి అధ్యక్షులు జంగయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి దారం వెంకటేష్ గుప్త, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, మరియు మాం చాల వీర ప్రకాష్, జిల్లా హరిబాబు గుప్త, మధు, సురేంద్ర నాయుడు, గోపీ, శరణమయ్య, జూలూరు విజయకుమార్ గుప్త, వెలుగుట్ట శివాలయం మాజీ చైర్మన్ కొంగల శ్రీధర్, ఓంకారం విక్రమ్ రాజు, స్థానికులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే

# లక్ష్మారెడ్డి కి వినతి పత్రం

### పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మరియు మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి



కాప్రా (ప్రశ్న న్యూస్) ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులకు విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయం మేరకు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి సైనిక్ పూరి లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎస్ఎఫ్ఐ బృందం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు అందజేయాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 7,792 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.నిత్యావసర దరలుకనుగుణంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు.గత ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ ఛార్జీలను తక్షణమే అమలు చేయాలన్నారు.రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు,సంక్షేమ వసతి గృహాలు,కేజీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు, విద్యార్థులకు దుప్పట్లు యూనిఫార్మ్ ట్రంకు పెట్టెలు గ్లాస్ ప్లేట్లు అందించాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీనితోపాటు నియోజకవర్గంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని, ఉప్పల్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, కాప్రా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వీటి పైన ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఎస్ఎఫ్ఐ బృందం అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, టి.అరుణ్, కాప్రా మండల సహాయకార్యదర్శిలు అనిల్, మనీష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకానికి

# ప్రజాపాలన అప్లికేషన్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరాక ఎన్నికల ముందు ప్రకటించిన పథకాలను అమలు చేయాలనే లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరు పథకాలను ప్రవేశపెట్టాలని లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం తో పాటు ప్రజలకు రేషన్ కార్డులు మహిళలకు 2500 రూపాయలు, దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వము ద్వారా దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందిస్తారని ప్రభుత్వం తెలిపింది, ఇదే అదను చేసుకొని కొంతమంది జిరాక్స్ సెంటర్లు, మీసేవ సెంటర్లు, జిరాక్స్ కాపీలను 20 రూపాయల నుంచి 50 రూపాయలకు అమ్ముతున్నారు.

సామాన్య మధ్యతరగతి ప్రజలు 50 రూపాయలు పెట్టి ఈ ఫారాలను బయటకొంటున్నారు. ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తు ఫారాలు ఇస్తామని చెప్పిన ఎక్కడ ప్రజలకు ఉచితంగా ఇచ్చిన దాఖలాలు లేవని డబ్బులు పెట్టి కొనుక్కోవడం జరుగుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# అయోధ్య రైల్వేస్టేషన్ జాతికి అంకితం

**లక్నో :** కొత్తగా హంగులు అద్దిన అయోధ్య రైల్వే స్టేషన్ని ప్రారంభించారు. అయోధ్య రైల్వే స్టేషన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇప్పటికే ఉన్న స్టేషన్కి కొత్త హంగులు అద్ది మరింత అందంగా తీర్చి దిద్దారు. దీనికి అయోధ్య ధామ్ జంక్షన్ అని పేరు పెట్టారు. ఈ రెనోవేషన్ కోసం ప్రభుత్వం రూ.240 కోట్లు ఖర్చు చేసింది. లిఫ్ట్, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్స్, క్లాక్రూమ్స్తో పాటు ఫుడ్ ప్లాజాలు ఏర్పాటు చేసింది. రామ మందిర ఆకృతిలోనే స్టేషన్ని తీర్చి దిద్దారు. ఆ తరవాత యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్తో కలిసి స్టేషన్ని పరిశీలించారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీకి ఎయిర్పోర్ట్లో స్వాగతం పలికారు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా ఉన్నారు. రైల్వే స్టేషన్కి చేరుకునే క్రమంలో ప్రధాని మోదీ మెగా రోడ్ షో నిర్వహించారు. ఆయన అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని దారి పొడవునా ఆయనకు అభివాదం చేశారు. ఇదే స్టేషన్లో ఆరు వందేభారత్ రైళ్లతో పాటు, రెండు అమృత్ భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపారు. పుష్పుల్ టెక్నాలజీతో తయారు చేసిన ఈ రైళ్లు ఇప్పటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. రైల్వే స్టేషన్ని మొత్తం మూడు అంతస్తుల్లో నిర్మించారు. వందేభారత్ రైల్ని ప్రారంభించిన తరవాత ఆ ట్రైన్లో ఎక్కారు ప్రధాని మోదీ. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ స్టేషన్లో ఇంకెన్నో ప్రత్యేకతలున్నాయి. అందరికీ అందుబాటులో ఉండే ఈ స్టేషన్కి సర్టిఫికేట్ లభించింది. అంతే కాదు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఎనిటజీనిబి ఖీసీసీఎబ అందుబాటులో ఉన్నాయి. సిక్రూమ్ కూడా నిర్మించారు. టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్నీ ఏర్పాటు చేశారు. స్టేషన్ టాప్ ఫ్లోర్ని రాముని విల్లు ఆకారంలో నిర్మించారు. అంతే కాదు. ఇందులో ఎయిర్ పోర్ట్ తరహా వసతులు కల్పించారు. ట్యాక్సీ బే కూడా ఉంది.

# కలకలం రేపుతున్న కోమటిరెడ్డి పోస్టర్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖ దక్కాయి. ఇటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రోడ్లు భవనాల శాఖతోపాటు సినిమాటోగ్రఫీ శాఖలు దక్కాయి. ప్రభుత్వం ఏర్పాటయి నెలరోజులు కూడా పూర్తి కాలేదు. అపుడే సొంత పార్టీలో విభేదాలు వచ్చాయా ? మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎందుకు ఎక్స్ వేదికగా ఆ పోస్టు పెట్టారన్న దానిపై తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే...భట్టి విక్రమార్కతో కలిసి ఉన్న ఫోటోను పోస్టు చేశారు. ఇక్కడి వరకు కథ బాగానే ఉంది. ఒకే పార్టీ నాయకులు కావడంతో ఫోటో పోస్టు చేయడంలో ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే ఇద్దరు నేతలు నవ్వుతూ...దాని వెనుక పెట్టిన క్యాప్షన్ పై దుమారం మొదలైంది. ఒకర్ని ఒకరు చూసుకుంటున్న ఈ పోస్టర్ లో కలిసి కొత్త శకాన్ని నిర్మిద్దాం టైటిల్ పెట్టారు. అందులోనూ కొత్తశకం అన్నదాన్ని హైలైట్ చేశారు. దీనిపైనే ఆసక్తికరంగా జరుగుతోంది. ఇద్దరు కలిసి నడవడం ఏంటి ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉన్న ఫోటోను పెట్టి...ఈ క్యాప్షన్ పెడితే సరిపోయిందని కొందరు అంటున్నారు. అలా కాకుండా ఉపముఖ్యమంత్రితో ఉన్న ఫోటోకు క్యాప్షన్ పెట్టడంపై దుమారం మొదలైంది. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెరవెనుక ఏమైనా నడిపిస్తున్నారా ? అన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు కూడా కాలేదు. అప్పుడే నేతల మధ్య లుకలుకలు షురూ అయ్యాయా అని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివన్నీ కామన్ అని కూడా అంటున్నారు. ఏమీ లేకపోతే ఇద్దరు నేతలు...సందర్భం లేకుండా ఎందుకు ఫోటో పెట్టారు ? కలిసి కొత్త శకాన్ని నిర్మిద్దాం టైటిల్ ఒక్కటే కాదు...నేతల బ్యాక్ గ్రౌండ్ లో తెలంగాణ ప్రభుత్వం సింబల్, కొత్త సెక్రటేరియట్ భవనాన్ని కూడా పెట్టడంతో కాంగ్రెస్ పార్టీలో ఏదో జరుగుతోందన్న చర్చ మొదలైంది. నిప్పు లేకుండా పొగ రాదు కదా అని కొందరు అంటున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై అటు భట్టి విక్రమార్క, ఇటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# రానున్న జనవరి18 నుండి 20 వరకు మూడు రోజుల పంచాయితీ రాజ్ సంస్థల జాతీయ స్థాయి కార్యశాల



**– విజయవంతానికి పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేయండి**

**తిరుపతి** రానున్న సంవత్సరం 2024 జనవరి18 నుండి 20 వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ వారు సూచనల మేరకు ఆం.ప్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై (ఊఆఉలు) రెండవ థీమ్ అయిన ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై 3-రోజుల జాతీయ వర్క్‌షాప్ నకు వివిధ రాష్ట్రాల నుండి మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ఇతర అధికారులు స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొననున్నారు అని పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మరియు జెసి శుభం బన్సల్ వారితో కలిసి సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడుతూ రానున్న సంవత్సరం 2024 జనవరి18 నుండి 20 వ తేదీ వరకు మూడు రోజుల పాటు భారత పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ వారు సూచనల మేరకు ఆం.ప్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై (ఊఆఉలు) రెండవ థీమ్ అయిన ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై 3-రోజుల జాతీయ వర్క్‌షాప్ నకు వివిధ రాష్ట్రాల నుండి మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ఇతర అధికారులు స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సుమారు వెయ్యి మంది పాల్గొననున్నారు అని పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. జాతీయ కార్యశాలలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన ఉంటుందని తెలిపారు. కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ (ఓఱఖఖీ) పంచాయితీ రాజ్ సంస్థలలో (ఖఖీఎలు) సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఊఆఉలు) స్థానికీకరణ ప్రక్రియను బలోపేతం చేయడం లో భాగంగా " మొత్తం ప్రభుత్వం మరియు మొత్తం సొసైటీ" విధానం యొక్క లక్ష్యాలను నెరవేర్చడానికి ఒకే ఫోరమ్‌లో విభిన్న వాటాదారులను తీసుకురావడం ఈ వర్క్ షాప్ నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయం తో ఈ కార్యక్రమం ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా వివిధ స్టాల్ ల ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రవాణా కమిటీ, కల్చరల్ కమిటీ, ప్రోటోకాల్ కమిటీ, ఫుడ్ కమిటీ, విద్యుత్ కమిటీ, మీడియా కమిటీ తదితర కమిటీల ఏర్పాటుతో వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు సిద్ధం కావాలని సూచించారు. రైల్వే స్టేషన్, ఏర్పోర్ట్ లలో, వసతి ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు ఉండాలని సూచించారు. లైజన్ అధికారులను నియామకం చేయాల్సి ఉంటుందని తెలిపారు.

జిల్లా యంత్రాంగం సమన్వయంతో టీటీడీ వారు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి దర్శనం తదితర సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రాజశేఖర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆదిసేశారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో చిరుత, ఎలుగుబంటి కలకలం





**తిరుమల** తిరుమలలో మరోసారి చిరుత, ఎలుగుబంట్ల కలకలం రేపింది. ట్రాప్ కెమెరాల్లో చిరుత ఎలుగుబంట్ల కదలికలు నమోదయ్యాయి. గడచిన నెల రోజుల్లో రెండు రోజులు ట్రాప్ కెమెరాలో కదలికలు నమోదయ్యాయి. డిసెంబరు 13, 29 నాడు ట్రాప్ కెమెరాకు చిరుత చిక్కింది. దాంతో టీటీడీ అప్రమత్తమయ్యారు. నడకమార్గంలో భక్తులకు సూచనలు చేసారు. భక్తులు అప్రమత్తంగా గుంపులు గుంపులుగా వెళ్లలని సూచించారు.

# మరోసారి వివాదస్పదంగా మారిన పబ్స్

## పబ్బుల్లో గలీజ్ దందా పై స్థానికుల ఫిర్యాదు

**హైదరాబాద్ :** బంజారాహిల్స్ లో పబ్స్ మరోసారి వివాదస్పదంగా మారాయి. పబ్బుల్లో యువతులతో అశ్లీల నృత్యాలు చేయిస్తూ న్యూసెన్స్ చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసారు. స్టైల్ రాక్ క్లబ్, స్కై లాంజ్, రియోట్ పబ్, టాస్ పబ్ లపై ఫిర్యాదు చేసారు. పబ్ లో యువతులను ఏర్పాటు చేసి కస్టమర్లను అట్రాక్ట్ చేస్తూ గలీజ్ దందా కు తెర లేపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికంగా బంజారాహిల్స్ ప్రజలకు తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి. గతంలో ఇదే పబ్ ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ సిఐ నరేందర్ సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు దందా ఆపి మళ్లీ అశ్లీల దందాకు పబ్ నిర్వాహకులు తెర లే

# బిర్యానీలో బల్లి

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డైరీ ఫామ్ చౌరస్తాలో ఉన్న డెక్కన్ ఎలైట్ హోటల్ బిర్యానీ లో బల్లి కలకలం రేపింది. మద్యాహ్నం బిర్యాని తినడానికి హోటల్ కు కొంతమంది యువకులు వచ్చారు. బిర్యానీ ఆరగించిన తరువాత చివరిలో బల్లి ప్రత్యక్షం కావడంతో ఆశ్చర్యపోయారు. ఒక్కసారిగా షాక్ కు గురైన యువకులు, హోటల్ యాజమాన్యం పై మండి పడ్డారు. బిర్యానీ తిన్న కొద్దిసేపటి కే వాంతులు చేసుకున్నారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. బాధితులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.

# నగరాన్ని కప్పేసిన మంచు దుప్పటి

**హైదరాబాద్** నగరం లో రోజు రోజుకి ఉష్ణోగ్రత లు పడిపోతు0డటంతో నగరమంతా మంచి దుప్పటితో కప్పి వేయబడింది. నగర శివాలలో హయత్ నగర్ వనస్థలిపురం రహదారుల్లో ఈ రోజు ఉదయం 8.30 గంటల సమయం లో కూడా నగరాన్ని మంచు దుప్పటి కప్పేసింది,చలి ఎక్కువగా అవడం,మంచు పొగతో కప్పి వేయటం తో నగర వాసులు బయటకి వెళ్ళడానికి అదేవిధంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,ముందు వాహనాలు కనపడక లైట్ లు వేసుకుని వెళ్ళారు వాహనదారులు..

# నకిలీ డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్** ఉత్తరాఖండ్లోని కాశీపూర్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి నకిలీ డ్రగ్స్ ప్రవేశంపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సేకరించిన ఇంటెలిజెన్స్ ఆధారంగా, తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక బృందం డిసెంబర్ 29న హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఛేదించింది. నకిలీ యాంటీబయాటిక్స్, హైపర్టెన్షన్ మరియు కొలెస్ట్రాల్ మందులు, అనాల్జెసిక్స్ మరియు ఇరవై ఆరు లక్షల విలువైన నకిలీ డ్రగ్స్ నిల్వలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు. 'ట్రాకాన్ కొరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో కొరియర్ షిప్పింగ్ కంపెనీ ద్వారా హైదరాబాద్కు నకిలీ డ్రగ్స్ రవాణాకు సంబంధించిన విశ్వసనీయ సమాచారంపై ప్రత్యేక బృందం దిల్సుఖ్నగర్ మరియు ఉప్పల్లోని కొరియర్ కార్యాలయాలపై దాడులు నిర్వహించింది మరియు 'మెషిన్ పార్ట్స్' ఉన్నట్లు పేర్కొంటున్న ఒక్కొక్కటి 14.5 కిలోలు మరియు 13.34 కిలోల బరువున్న రెండు పార్శిళ్లను ఉత్తరాఖండ్లోని కాశీపూర్లో రామ్నగర్ రోడ్లోని అమర్ ఫార్మాస్యూటికల్స్ ద్వారా బుక్ చేసినట్లు కనుగొన్నారు. , కాశీపూర్ మరియు పేర్కొన్న పొట్లాలను పువ్వాడ లక్ష్మణ్, హైదరాబాద్ మొబైల్ నంబర్ 8309612706కు డెలివరీ చేశారు. డిసిఎ అధికారులు పువ్వాడ లక్ష్మణ్ను అతని మొబైల్ నంబర్ ద్వారా గుర్తించడానికి పోలీసు అధికారుల సహాయం తీసుకున్నారు మరియు దిల్సుఖ్నగర్లోని శివగంగా థియేటర్ సమీపంలోని బార్లో అతన్ని పట్టుకున్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

**– అంగన్వాడీలు, కేజీబీవీ సిబ్బందికి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు భరోసా..**

**– ప్రభుత్వ ఉదాసీనత, నిర్లక్ష్య వైఖరిపై మండిపాటు..**

**శ్రీకాకుళం** డిమాండ్ల సాధనకు సమ్మె బాట పట్టిన అంగన్వాడీ ఉద్యోగులు, కస్తూర్బా గాంధీ విద్యాలయాల సిబ్బందిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. ఉదాసీన వైఖరి వదిలి, ఉద్యోగుల సంక్షేమానికా కృషి చేయాలని హితవు పలికారు. ఉద్యోగులకు తనతో పాటు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. తమ డిమాండ్ల సాధన కోరుతూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు, కేజీబీవీ చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. వారికి సంఘీభావం తెలిపి, మాట్లాడారు. గత 18 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా లక్షా 10 వేలమంది ఉద్యోగులు రోడ్డు పైనే ఉన్నారని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం చీమ కుట్టినట్లు కూడా వ్యవహరించక పోవడం, అంగన్వాడీ వ్యవస్థను చిన్నచూపు చూడటమేనని విమర్శించారు. కనీసం సరైన రీతిలో చర్చలకు కూడా ఆహ్వానించక పోవడం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుతో ఉద్యోగుల కుటుంబాలతో పాటు కేంద్రాల్లోని చిన్నారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విద్య, ఉపాధ్యాయులు, బోధనా సిబ్బందికి ఎంతో విలువ ఇచ్చేవారని ఎంపీ గుర్తు చేశారు. అయితే... ప్రస్తుత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ అంటే కేవలం రంగుల గదులకే పరిమితం చేశారని ఆక్షేపించారు. నెలనెలా జీతాలు కూడా చెల్లించకుండా ఉద్యోగును ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

# కొనసాగుతున్న వైకాపా ఇన్ చార్జుల కసరత్తు

అమరావతి: పలు నియోజకవర్గాల్లో వైకాపా ఇన్ చార్జీల మార్పుపై కసరత్తు కొనసాగుతోంది. సీఎం పిలుపు మేరకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి పలువురు వైకాపా ఎమ్మెల్యేలు వచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణా రావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తదితరులు సీఎం కార్యాలయానికి వచ్చారు. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇన్ చార్జీల మార్పుపై సీఎంతో బాలినేని చర్చించారని సమాచారం. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై సీఎం చర్చించారు. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇన్ చార్జీలను ఖరారు చేయనునారు సీఎం.

# ఇద్దరు దొంగల అరెస్టు

**తిరుపతి** ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేసారు. నిందితులు పసుపులేటి సాయి (28), వినోద్ కుమార్ (30)గా గుర్తించారు. రూ. 6.90 లక్షలు విలువ చేసే 1,266 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇదివరకు పలు కేసులలో ముద్దాయిలుగా ఉన్నారు. ముద్దాయిలుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

## చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను

# అమలు చేస్తాం

**పటాన్ చెరు** ప్రభుత్వం నేరుగా ప్రజల ముందుకు వచ్చి అంకితభావంతో నిర్వహిస్తున్నదే ప్రజా పాలనని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. శనివారం నాడు ల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బందంకొమ్ము లో ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్డ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, జిల్లా కలెక్టర్ శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం రెండు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేసి చూపిస్తున్నామన్నారు. వ్యక్తులు మారవచ్చు కాని వ్యవస్థ మాత్రం శాశ్వతమని, పరిపాలన దక్షత ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజాపాలన జనవరి 6 వరకు కొనసాగుతుందన్నారు. మహిళలకు , వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం చేసిన ఒక అద్భుతమైన ఆలోచన , మహిళలకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ముఖ్యమైన ధ్యేయమన్నారు. ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

**కరీంనగర్** కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల లక్షలాది ఆటో కార్మికులు రోడ్డుపై పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా యూనియన్ నాయకులు ఆవేదన చెందుతున్నారు... రోజు రోజుకి పూట గడవడమే కష్టంగా మారిందని... ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఆటోడ్రైవర్లకు కనీస ఉపాధి చూపించాలని వారు కోరుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీతో పాటు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన ఆటో డ్రైవర్లు తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు

# కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు హజరయ్యారు. కోటపల్లి ప్రాజెక్టులో బోటింగ్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఐదు సంవత్సరాలలో వికారాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని.. కోటిపల్లిలో ప్రాజెక్టులో బోటింగ్ ప్రారంభించడం వల్ల స్థానిక యువతకు, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని.. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక కేంద్రంగా వికారాబాద్ పట్టణాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు.

# అంబులెన్స్‌కు దారిచ్చిన సీఎం కాన్వాయ్

**హైదరాబాద్** ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం ఇవ్వడంలో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారు. మరోసారి తన హోదా, అధికారంకన్నా మానవత్వమే మిన్న అని నిరూపించారు సీఎం. శనివారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లే క్రమంలో కేబీఆర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఓ అంబులెన్స్ అటుగా రావడం కనిపించింది. ఇది గమనించిన సీఎం అంబులెన్స్ కు దారివ్వాలని సూచించారు. దీంతో సీఎం కాన్వాయ్ అంబులెన్స్ కు దారిచ్చింది. అటుగా వెళుతున్న కొందరు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గతంలోనూ తన కోసం ట్రాఫిక్ ను ఆపొద్దంటూ సీఎం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమైంది.

# అనుమానంతో భర్త పనిపట్టిన భార్య

**పరిగి** భర్త తనను విడిచి మరొకరితో తిరుగుతున్నాడని.. తన సోదరులతో కలిసి భర్తను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కాళ్ళూ చేతులు కట్టి పోలీసులకు అప్పగించిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగిలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోల్ గ్రామానికి చెందిన పరిగి రాం కుమార్ అనే యువకుడికి కొందుర్గు మండలం చేర్యపల్లి గ్రామానికి చెందిన రజితతో ఐదేళ్ళ క్రితం వివాహం జరిగింది. వారికి ఓ కుమారుడు ఉన్నాడు. కొన్నేళ్లు ఈ దంపతులు అన్యోన్యంగా వున్నప్పటికీ... మెల్లమెల్లగా వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్య రజితను పట్టించుకోకుండా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఈ రోజు మధ్యాహ్నం రామ్ కుమార్ బైక్ పై మరో యువతిని ఎక్కించుకొని వెలుతూ రజిత ఆమె సోదరుల కంట పడ్డాడు. దీనితో ఆగ్రహానికి లోనైన వారు వెంబడించి పట్టుకొని కాళ్ళూ చేతులు కట్టి పోలిసులకు అప్పగించారు. వీరు గొడవతో హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయింది. తనకు ఎలాగైనా న్యాయం చేయ్యాలని, భర్త చేస్తున్న పనులవల్ల తమ కుటుంబం రోడ్డున పడుతుందని, తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ పోలిసులను వేడుకుంది. గతంలోను ఓ మైనర్ బాలిక విషయంలో రామ్ కుమార్ జైలుకు వెళ్లిన సమయంలో తనను జైలు నుంచి విడిపించుకున్నానని.. అయినా మారడం లేదనీ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

# కొలికపూడి శ్రీనివాస్‌రావు అరెస్ట్ ?



**అమరావతి/హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు డా. కొలికపూడి శ్రీనివాస్‌రావు ను అరెస్ట్ చేసేందుకు ఏపీ సీఐడీ ప్రత్యేక బృందం హైదరాబాద్‌కి చేరుకున్నది. 8 మంది సీఐడీ అధికారులు నల్లగండ్లలోని అపర్ణ సైబర్ లైఫ్ గేటెడ్ కమ్యూనిటీలో ఉండే కొలికపూడి శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్నది. కొలికపూడి హైదరాబాద్‌లో అందుబాటులో లేరని కొలికపూడి శ్రీనివాస్‌రావు సతీమణి చెప్పినా వినడం లేదు. కొలికపూడి భార్య అప్పటికే ఆఫీసుకు వెళ్లింది. అయితే ఆమెని తన ఇంటికి రావాలని.. కొలికపూడి సమాచారం చెప్పాలని ఏపీ సీఐడీ అధికారులు కొలికపూడి శ్రీనివాస్‌రావు సతీమణిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. తన ఇంట్లో పాప కేర్ టేకర్ మాత్రమే ఉన్నారని తాను చెప్పినా కూడా ఏపీ సీఐడీ అధికారులు వినడం లేదని కొలికపూడి శ్రీనివాస్‌రావు భార్య ఆందోళన వ్యక్తం చేసింది. కొలికపూడి శ్రీనివాస్‌రావు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎలాగైనా వెళ్లాలని సీఐడీ బృందం ప్రయత్నిస్తోంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాగా.. అపార్ట్‌మెంట్ ఫ్లోర్‌లోకి వచ్చి సీఐడీ బృందం కొలికపూడి శ్రీనివాస్‌రావు కోసం వేచి చూస్తోంది. ఈ రోజు ఎలాగైనా కొలికపూడి శ్రీనివాస్‌రావుని అరెస్ట్ చేయాలని ఐపీ సీఐడీ అధికారులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**కొలికపూడి ఏమన్నారంటే...** "ఆంధ్రప్రదేశ్ అనే సమాజానికి, పంటకు పట్టిన చీడ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఆయన తల నరికి ఎవరైనా తెస్తే నేను కోటి రూపాయలు ఇస్తా" అంటూ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు ఓ న్యూస్ చానల్ డిబేట్‌లో ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రాంగోపాల్ వర్మ ఆంధ్రప్రదేశ్ డీజీపీని రెండు రోజుల క్రితం కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. కాగా ఆర్జీవీ తెరకెక్కించిన 'వ్యూహం' చిత్రం విడుదల సమయంలో కొలికపూడి శ్రీనివాసరావు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గవర్నర్ మార్పుపై స్పందన

అంగీకరిస్తే తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవుల నుంచి తప్పుకునే అవకాశమున్నట్లు ఊహాగానాలు వచ్చాయి. వీటిపై ఆమె స్పందించారు. శనివారం సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని అయోధ్య రామాలయ ద్వారాలు తయారు చేసిన అనురాధ టింబర్ డిపోను గవర్నర్ తమిళిసై సందర్శించారు. అనంతరం గవర్నర్ పదవికి రాజీనామా చేసి తూత్తుకుడి ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తల్ని ఖండించారు. అదంతా ప్రచారం మాత్రమేనన్నారు. తాను తెలంగాణలోనే ఉంటానని , ప్రజలతో ఉండడానికి ఇష్టపడతానన్నారు. ప్రజల కోసం పని చేయడానికి ఇష్టపడతానన్నారు. తాను ఢిల్లీ కి ఎలాంటి రిక్వెస్ట్ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. తనకు బీజేపీ అధిష్టానం ఏ బాధ్యత అప్పగిస్తే అది ఫాలో అవుతానన్నారు. తాను తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గానే కొనసాగుతానని, ప్రధాని మోదీ, రాముడి దయతో విధులు నిర్వహిస్తున్నట్లు తమిళిసై వెల్లడించారు. తాను అసలు ఢిల్లీ వెళ్లలేదని, ఎవరినీ రిక్వెస్ట్ కూడా చేయలేదన్నారు. తూత్తుకుడిలో వరదలు రావడంతో అక్కడ పర్యటించానని, తానేమీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదన్నారు. అయోధ్య ద్వారాల తయారీ పరిశ్రమకు రావడం ఆనందంగా ఉందని, రాముడి ప్రతిమ చూసి చాలా సంతోషం కలిగిందన్నారు. గవర్నర్ గా తాను ఇక్కడికి రావాల్సిన అవసరం లేదని, కానీ మీడియాలో వార్తలు చూసి స్వయంగా చూడాలనిపించి ఇక్కడికి వచ్చానన్నారు.

# మూసిన ప్రతి బడి తెరవండి

చేశారు. ఇందు కోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల భర్తీకి చర్యలను తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలలో ఉన్న అవాంతరాలపై కూడా దృష్టిసారించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు సీఎం సూచనలు చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

# జనవరి 22న ఎవరూ అయోధ్యకు రావద్దు

తేదీన అయోధ్యలో ఉండే రద్దీ కారణంగా జనవరి 22 వ తేదీన భక్తులు ఎవరూ అయోధ్యకు రావొద్దని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆ తర్వాతి రోజు అంటే జనవరి 23 వ తేదీ నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చని మోదీ సూచించారు. ప్రజలు ఎవరూ అయోధ్యకు వచ్చి ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు.ఏళ్లుగా ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగే జనవరి 22 వ తేదీ చరిత్రలో విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆ రోజున దేశంలోని ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత దేశ చరిత్రలో జనవరి 22 వ తేదీ విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆ రోజు రాత్రి దేశంలోని ప్రతి ఇంటా రామ జ్యోతి వెలిగించాలని సూచించారు. ఒకప్పుడు రామ్ లల్లా టెంట్‌లో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని కానీ ఇప్పుడు అయోధ్య రాముడికి పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించామని స్పష్టం చేశారు.ఇక అయోధ్య ఎయిర్‌పోర్టును ప్రారంభించిన ప్రధాని మోదీ అయోధ్య విమానాశ్రయానికి త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నట్లు చెప్పారు. రోజుకు 10 లక్షల మంది రాకపోకలు సాగించేలా మహర్షి వాల్మీకీ ఎయిర్‌పోర్టును నిర్మించినట్లు తెలిపారు. అయోధ్యధామ్‌లో ఎక్కడ చూసినా రామనామమే వినిపించాలని.. అయోధ్యకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్‌షిప్‌లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. శనివారం ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎయిర్‌పోర్టులో యూపీ గవర్నర్ ఆనంది బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి రైల్వే స్టేషన్‌కు 15 కిలోమీటర్ల మేర మెగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో అడుగడుగునా జనం మోదీకి నీరాజనం పట్టారు. ఆ తర్వాత ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. 2 అమృత్ భారత్, 6 వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధాని మహర్షి వాల్మీకి ఎయిర్‌పోర్టును ప్రారంభించారు. దీంతో పాటు రూ.15,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

# విద్యుత్ శాఖను పీకల్లోతు అప్పుల్లో ముంచారు

అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నాం. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల వద్దకు వెళ్లి పరిస్థితులు తెలుసుకుంటున్నాం.' అని తెలిపారు.

## సింగరేణికి రూ.19 వేల కోట్ల బకాయిలు

తమతోనే కరెంట్ అని చెప్పి గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను అప్పుల్లోకి నెట్టారని సింగరేణికి రూ.19 వేల కోట్లు బకాయి పడ్డారని భట్టి తెలిపారు. అన్ని ప్రాజెక్టులను సందర్శించి వాటిపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుకు తెస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81,514 కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వం నుంచి డిస్కంలకు రూ.28 వేల కోట్ల బకాయి పడి ఉన్నామని వివరించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు రూ.50 వేల కోట్ల అప్పు ఉందని అన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హాని కలగకుండా నిపుణుల సూచనలతో ముందుకు వెళ్తామన్నారు.

# గ్యారంటీలపై అనేక అనుమానాలు

హైదరాబాద్ లో శనివారం వరకు 11.17 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యాయి. వాటి ద్వారా జరిమానా రూ. 7.7 కోట్ల వసూలు అయ్యాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3.5 లక్షల పెండింగ్ చలాన్లకు సంబంధించి డబ్బులు చెల్లించారు. ఈ చలాన్ల ద్వారా రూ. 2.86 కోట్లు వచ్చాయి.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 6.23 లక్షల పెండింగ్ చలాన్స్ క్లియర్ అయ్యాయి. ఈ చలాన్ల ద్వారా రూ. 6.31 కోట్ల వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అయితే డిసెంబర్ 25 తేదీలోపు పెండింగ్ ఉన్న చలాన్లకు మాత్రమే రాయితీ వర్తిస్తుందని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత ట్రాఫిక్ చలాన్లు పడితే ఫుల్ అమౌంట్ పే చేయాలని స్పష్టం చేశారు. గతంలో కూడా ప్రభుత్వం పెండింగ్ చలాన్లపై రాయితీ ప్రకటించింది. అప్పుడు రూ.300 కోట్లు వసూలయ్యాయి. అయితే గతం కంటే ఇప్పుడు ఎక్కువగా రాయితీ ప్రకటించింది. టూవీలర్స్,త్రీ వీలర్స్ పై 80 శాతం, టీఎస్ ఆర్టీసీ బస్సులపై 90 శాతం, 60 శాతం లైట్ వెయిట్ లేదా హెవీ వెయిట్ మోటార్ వెహికల్స్, కార్లపై 60 శాతం రాయితీ ప్రకటించారు.

# తెలంగాణలో కరోనా టెన్షన్

మారింది. వైద్యులు మాత్రం ఏమాత్రం అశ్రద్ధ వద్దని సూచిస్తున్నారు. అనుమానం ఉంటే వెంటనే కరోనా టెస్టు చేయించుకోవాలని చెప్తున్నారు. మాస్కు తప్పనిసరిగా ధరించాలని.. శానిటైజర్లు వాడాలని సూచిస్తున్నారు.దేశంలో కరోనా వ్యాప్తి పెరుగుతోంది. గత 24 గంటల్లో 743 కొత్త కేసులు నమోదయినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 225 రోజుల తర్వాత ఇదే అత్యధికమని ఒక్క మహారాష్ట్రలోని 129 కొత్త కేసులు వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం దేశంలో 3,997 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా మహమ్మారి బారిన పడి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో కేరళకు చెందిన వారు ముగ్గురు, కర్ణాటకకు చెందిన వారు ఇద్దరు, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్‌లో ఒక్కొక్కరు మృతిచెందినట్టు నమోదైంది. మరోవైపు దేశంలో కొత్త వేరియంట్ జేఎన్-1 వ్యాప్తి కూడా వేగంగా ఉంది. కొత్త కేసులు కూడా పదుల నుంచి వందల్లోకి వచ్చేశాయి. అయితే కొత్త వేరియంట్‌తో భయపడాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చెప్తోంది. కానీ అప్రమత్తతంగా ఉండాలని సూచిస్తోంది. రాబోయేది పండుగ సీజన్. న్యూయర్, సంక్రాంతి అన్నీ అందరూ కలిసి జరుపుకునే సంబరాలే. ఇలాంటి సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని చెప్తున్నారు వైద్య నిపుణులు. పది మందితో గుమికూడినప్పుడు మాస్కులు పెట్టుకోవడం మర్చిపోవద్దని ఇది కరోనా వ్యాప్తిని అరికడుతుందని పదే పదే సూచిస్తున్నారు. ఇక చేతులు పదే పదే శుభ్రం చేసుకోవడం వీలైనన్ని సార్లు శానిటైజర్ వాడటం ఉత్తమమని చెప్తున్నారు. కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మేలని హితవు పలుకుతున్నారు. ప్రజలంతా పండుగ సీజన్‌లో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని పదేపదే సూచిస్తున్నారు. సో బీకేర్ ఫుల్ అండ్ బివేర్ ఆఫ్ కరోనా.

# రైతు భరోసాపై అపోహలు వద్దు

రైతు భరోసాపై అపోహలు వద్దు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల్లో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టం చేశారు.

## గందరగోళాలపై స్పష్టత

ఇక, 'ప్రజాపాలన' దరఖాస్తులకు సంబంధించి ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావొద్దని సీఎం తెలిపారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావొద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## దరఖాస్తుల వెల్లువ

మరోవైపు, 'ప్రజాపాలన'కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించిన రెండు రోజుల్లో కేంద్రాల వద్ద అధిక రద్దీ నెలకొంది. ఇప్పటివరకూ దాదాపు 15 లక్షలకు పైగా అర్జీలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. 5 గ్యారెంటీలకు సంబంధించి లబ్ధి కోసం దరఖాస్తులు సమర్పించేందుకు ప్రజలు గ్రామ, వార్డు, డివిజన్ సభలకు పోటెత్తుతున్నారు. తొలి రోజు 7,46,414 అర్జీలు రాగా, రెండో రోజు రాష్ట్రవ్యాప్తంగా 8,12,862 అర్జీలు వచ్చాయి. జీహెచ్ఎంసీ, ఇతర కార్పొరేషన్లు, పట్టణాల్లో 4,89,000 దరఖాస్తులు రాగా, గ్రామాల్లో 3,23,862 అప్లికేషన్స్ వచ్చాయి. కొన్ని చోట్ల కేంద్రాల సమీపంలో బయటి వ్యక్తులు రూ.20 నుంచి రూ.100కు ఫారాలు విక్రయిస్తున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే అదునుగా కొందరు జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు సైతం అర్జీదారుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. అయితే, జిరాక్సులను అధికారులు తిరస్కరిస్తున్నారు.

## వీటిపై సందేహాలు

- దరఖాస్తులు నింపి అధికారులకు ఇచ్చే సమయంలో ప్రజల నుంచి పలు సందేహాలు వ్యక్తమయ్యాయి. రేషన్ కార్డు స్వగ్రామంలో ఉండగా, కుటుంబంతో హైదరాబాద్ లో ఉంటున్నామని, తాను ఎక్కడ దరఖాస్తు చేయాలి.? అనే సందేహం కొందరు వెలిబుచ్చారు.- అలాగే, గ్యాస్ కనెక్షన్లు మగవారి పేరు మీద ఉన్నాయి. రాయితీతో రూ.500కు సిలిండర్ వస్తుందా.? కనెక్షన్ మార్పించుకోవాలా.? అంటూ ప్రశ్నించారు. అయితే, వీటిపై అధికారుల నుంచి కూడా ఎలాంటి స్పష్టత రాలేదు.- ఫారం 4 పేజీల్లోనూ ఎక్కడా లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతా నెంబర్ ప్రస్తావించలేదు. దీంతో చాలా మందిలో నగదు సహాయం ఎక్కడ జమ చేస్తారు అనే సందేహం నెలకొంది.- ఒక ఇంట్లో 2 కంటే ఎక్కువ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. కొన్ని ఇళ్లల్లో అద్దెకు ఉంటున్నవారూ ఉంటున్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగానికి రాయితీ ఇందులో ఏ కనెక్షన్ కు వర్తిస్తుంది అనే అనుమానాలను అధికారుల వద్ద అర్జీదారులు వ్యక్తం చేశారు. అయితే, ముందు దరఖాస్తులు సమర్పించాలని ఆ తర్వాత దీనిపై స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

## దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు

మరోవైపు, అన్ని కేంద్రాల్లోనూ ప్రజలకు అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. రెండో రోజు 'ప్రజాపాలన' కార్యక్రమంపై శుక్రవారం కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలు దరఖాస్తులను డబ్బులు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి తేవొద్దని నిర్దేశించారు. కేంద్రాల వద్ద బారికేడింగ్, తాగునీటి సదుపాయం, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తులు నింపడంలో ప్రజలకు సహకరించేలా వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.

# రౌడీ పాలనకు టైం దగ్గర పడింది

అందరూ రోడ్డున పడ్డారు. సీఎం మాత్రం ప్యాలెస్ లో ఉన్నారు. వాటాలు అడుగుతున్న కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతున్నట్లు జగన్ కి అర్థం అయ్యే ఉంటుంది. బటన్ నొక్కి డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని దీంతో ప్రజలు రోడ్డున పడ్డారని, సీఎం జగన్ మాత్రం ప్యాలెస్ లో ఉన్నాడని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో ఈ తరహా రాజకీయాలు మునుపెన్నడూ చూడలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. హంద్రీనీవా లో నీళ్లు పారించమంటే, అవినీతి పారిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడంలేదని, వాటాలు అడుగుతున్న కారణంగా పెట్టుబడులు ఎవరు పెట్టడం లేదని చంద్రబాబు ఆరోపించారు.ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. మీ దాడులకు నేను భయపడను. మీరు తిన్నది కక్కిస్తాను. జగన్ సామాజిక న్యాయం ఎక్కడ చేశావు? వైసీపీలో సామాజిక న్యాయం నేతి బీర నెయ్యి చందం. వైసీపీలో రెడ్లు ఎవ్వరూ బాగుపడలేదు. నలుగురు రెడ్లు పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలు మాత్రమే బాగుపడ్డారు. మారాల్సింది ఎమ్మెల్యే అభ్యర్థులు కాదు సీఎం మాత్రమే. కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ వస్తే రాష్ట్రంలో 175 స్థానాలు మనవే. గాడి తప్పిన పాలన మళ్లీ సరి చేయాలి. ఇదే నా కోరిక" అని చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న చంద్రబాబు శాంతిపురంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం, నేతలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీడీపీ అధికారం కోల్పోయిన వెంటనే వైసీపీ సర్కార్ శీతకన్ను వేసిందన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం, అవినీతి పాలన సాగుతోందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమార్కుల ఆట కట్టించి, అవినీతి సొమ్మును కక్కిస్తామన్నారు చంద్రబాబు. మరోవైపు జాబు రావాలంటే బాబు రావాలని, యువత సైకిల్ ఎక్కితేనే అభివృద్ధి సాధ్యమన్నారు చంద్రబాబు.

# గ్యారంటీలపై అనేక అనుమానాలు

ఉంటాయని ఇలాంటి పరిస్థితులు వస్తుంటాయని అన్నారు. కానీ సంయమనం పాటించి, ఓపికతో ఉండి మన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మనసును గెలుచుకోవడం ద్వారా మళ్లీ మంచి స్థానంలో సుస్థిరంగా వెనక్కిరావడం జరుగుతుందని అన్నారు. ధైర్యం కోల్పోకుండా బలంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్‌కు మాకు కేవలం 1.7 శాతం మాత్రమే ఓట్ల తేడా ఉందన్నారు. వందరోజుల తర్వాత తమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమ్మక్క సారలమ్మ మహా జాతరకు జాతీయ పండగగా గుర్తింపు ఇవ్వాలని కవిత పేర్కొన్నారు. "లక్షలాది మంది భక్తులు దర్శించుకునే వన దేవతలకు జాతీయ గుర్తింపు ఇవ్వాలి. ఈ విషయంలో ప్రధాని మోదీ కృషి చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమ్మక్క సారలమ్మ జాతరను విస్మరించారు. తెలంగాణ వచ్చాక జాతరకు వైభవం తెచ్చాం. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. సరైన విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలి. జాతరకు వచ్చే భక్తులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ పార్టీ స్టాండు మారదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం విచారణ జరుపుతోంది కదా చూద్దాం ఏం జరుగుతుందోనన్నారు. ప్రభుత్వంలో ఉన్న వారి సెక్యూరిటీని అధికారులు చూస్తారన్నారు. అందులో భాగంగానే ల్యాండ్ క్రూయిజర్ కార్లు విజయవాడలో ఉంచినట్టున్నారని దీన్ని ఇష్యూ చేయడం వల్ల ముఖ్యమంత్రి గౌరవమే తగ్గుతుందని కవిత పేర్కొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరగాలి

### - డి యస్ పి శ్రీనివాస్ రెడ్డి




**డోన్** నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని డోన్ డి యస్ పి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు, స్థానిక డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు శనివారం ఉదయం వేలేకర్ల సమావేశంలో డిసెంబర్ 31 రాత్రి పోలీస్ వారు ఆంక్షలు విధించారు,ఈ సమావేశంలో డోన్ డియస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా డిసెంబర్ 31 అర్ధ రాత్రి తాగి వాహనం నడిపేతే వారి వాహనం సిజ్ చేస్తాం అన్నారు,అలాగే పట్టణ లో పలు వీధులలో టూ వీలర్స్ సైలన్స్ సౌండ్ పెంచి తిరిగి ప్రజల కు ఇబ్బంది కలిగించి తిరిగేతే వారిపై చర్యలు తీసుకోని వారి బండి ని సిజ్ చేస్తాం, నూతన సంవత్సరన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు, వేడుకలు తమ తమ ప్రదేశాలలో జరుపుకోవాలని,రోడ్ల పైన, గాని విధులలో ఎలాంటి అసాంగిక కార్యక్రమలు పాల్పడిన వారిపైన చర్యలు ఉంటాయి అనీ అన్నారు, కావున యువత జాగ్రత్త గా వాహనాలు నడిపేటప్పుడు వారి వాహనాలు పైన ముగ్గురు, నాలుగురు మంది ని ఎక్కించుకొని నడుపరాదు,వారిపై పోలీస్ నిఘా ఉంటుంది, కావున పట్టణ ప్రాంత యువత, తగు సూచనలు పాటించండి అని డి యస్ పి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు, ఈ కార్యక్రమం లో పట్టణ సి ఐ ప్రవీణ్ కుమార్, యస్ ఐ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు,

## అప్పులు తీర్చలేక

# దొంగగా మారిన యువకుడు

**హైదరాబాద్** బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని సిసిఎస్, బోరబండ క్రైమ్ పోలీసులు నిందితుడను చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సార్ నగర్ ఏసిపి, బోరబండ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్, డి ఐ భూపాల్ లతో కలిసి నిందితుడి వివరాలను మీడియాకు వెల్లడించారు. ఏసిపి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బోరబండలో గత కొంతకాలంగా ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న మణికంఠ అనే ఒక దొంగని అదుపులోకి తీసుకున్నామన్నారు. మొత్తం 207 గ్రాముల బంగారం, 5000 నగదును చోరీ చేసినట్టు పోలీసులు విచారణలో తేలింది. ఎమ్మెస్ మక్తా లో నివాస ముంటు పంజాగుట్ట లోని పి వి ఆర్ లో బాక్స్ లో పని చేస్తూ ఉండేవాడు. స్వస్థలం ఈస్ట్ గోదావరి లోని మల్లేపల్లి వాసి. ఆన్లైన్లో గ్యాంబ్లింగ్, ఇతర గేములు ఆడటం ద్వారా ఆర్థికంగా నష్టపోయాడు. ఉద్యోగం చేసే డబ్బులు అతనికి సరిపోయేవి కాదు. దీంతో సులభంగా డబ్బులు సంపాదించి అప్పులు తీర్చాలనే ప్లాన్ వేసుకుని కొన్ని రోజులు బోరబండ లోని పలు ప్రాంతాల్లో రెక్క నిర్వహించి అనంతరం దొంగతనం జేసేవాడు. బాధితులు ఫిర్యాదు మేరకు బోరబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగించి సిసిఎస్ పోలీసులతో కలిసి మణికంఠను అరెస్టు చేసినట్లు ఏసిపి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా అతని వద్ద నుండి 54 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుడని నేస్తమా ముందు హాజరు పరిచి కస్టడీలోకి తీసుకొని చేసిన మరింతగా దర్యాప్తు చేస్తామన్నారు.

## అన్నను హతమార్చిన

# తమ్ముడు

**కొత్తపేట నియోజకవర్గం** కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో శ్రీనివాస్ అనే వ్యక్తిని సొంత తమ్ముడు సోమశేఖర్ హత్యకు చేసిన సంఘటన కలకలంరేపింది. వీరు ముగ్గురు అన్నదమ్ములు. వీరితో పాటు తల్లి కూడా నివాసం వారి వద్దే ఉంటుంది. వీరిలో పెద్ద వాడయిన శ్రీనివాస్ కు మాత్రమే వివాహం అయ్యింది. ఐతే వీరి ముగ్గురు అన్నదమ్ములు మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లు పోలీస్ లు చెబుతున్నారు. మానసిక సంబంధమైన వ్యాధి గురించి రాజమండ్రి మానసిక ఆసుపత్రిలో చికిత్స కూడా పొందుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అన్నదమ్ములు మధ్య తరచూగొడవలు జరుగుతుంటాయని, రాత్రి కూడా అదేవిధంగా గొడవ జరుగగా అందరూ నిద్రిస్తున్న వేల తమ్ముడు సోమశేఖర్ ఐరన్ రాడ్ తో తల పై బలంహా కొట్టడంతో అన్న శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు పోలీసులు. ఇప్పటివరకు విషయం బయటకు రాకపోవడానికి కారణం కూడా వీరి మానసిక పరిస్థితి కారణంగా అని తెలుస్తుంది. విషయం తెలిసిన వెంటనే కొత్తపేట డిఎస్పీ రమణ, ఇంచార్జి సీఐ ప్రశాంత కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## జనవరి 20న హలో వాల్మీకి

# - ఛలో కర్నూల్ కార్యక్రమం



**పత్తికొండ** నియోజకవర్గమైన పత్తికొండలో వాల్మీకి,బోయల ఎస్టి పునరుద్ధరణ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో 2024 జనవరి 20 తారీఖున హలో వాల్మీకి చలో కర్నూల్ అంటూ వాల్మీకి/బోయల యువగర్జన మరియు రిలే నిరహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని వాల్మీకి నాయకులు శనివారం రోజున తెలియజేశారు.ఈ సందర్భంగా వారు యువగర్జన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను పత్తికొండ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లోని వాల్మీకి గుడినందు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వాల్మీకి సీనియర్ నాయకులు సోమశేఖర్,బీటీ గోవిందు,రాంపల్లి తిరుపాల్,శభాష్ పురం హనుమంతు,కొట్టాల వెంకట రాముడు లు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టి పురుద్ధరణ విషయంలో ఎవరు ముందుకొచ్చి పోరాటం చేసిన పార్టీలకతీతంగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తెలియజేశారు.వాల్మీకి యువసేన యువకులు మంచి ఆలోచన తోటి ఒక కార్యక్రమం తీసుకోవడం జరిగిందని,కాబట్టి పత్తికొండ నియోజకవర్గం నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున యువగర్జన కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.అలాగే వాల్మీకులు ఏ రాజకీయ పార్టీలో ఉన్న ఒకరికొకరు సహకరించుకొని రాజకీయంగా ఎదగాలని వారు తెలియజేశారు.వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపల్లి సూరన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు శేష శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు రంగ నాయకులు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం వాల్మీకులందరూ యువగర్జన కార్యక్రమానికి మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ రామకృష్ణ,చక్రాల ముని నాయుడు, ఎంపీటీసీ రాజు,వాల్మీకి గుడి ధర్మకర్త కృష్ణ, పత్తికొండ ప్రసాద్,పందికోన సుధాకర్,కొత్తూరు పాండు,మద్దికేర సూరన్న,గుజ్జల ప్రహల్లాద, ఏకాశి రామనాయుడు,దూదేకొండ రాముడు, పందికోన రాజు,మద్దికేర చిన్న సూరన్న,దెబ్బల సతీష్ తదితర వాల్మీకి సోదరులు పాల్గొనడం జరిగింది.

# జగన్ వైపు బీజేపీ, కాంగ్రెస్ చూపు


కేంద్రంలో హ్యాట్రిక్ విజయం కోసం రాష్ట్రాల వారీగా పొత్తుల వ్యవహారంలో ఆచి తూచి నిర్ణయం తీసుకుంటోంది. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది.

ఇదే సమయంలో ఏపీ నుంచి ఆసక్తికర అంశం ఇప్పుడు చర్చకు కారణమవుతోంది. కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా తమ నిర్ణయాల అమలులో రాజ్యసభ కీలకంగా మారుతోంది. అక్కడ ప్రస్తుతం వైసీపీకి 9 మంది సభ్యుల బలం ఉంది. ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలకు రాజ్యసభలో వైసీపీ మద్దతిస్తూ వచ్చింది. ఇక, మార్చిలో రాజ్యసభలో ఖాళీ కానున్న 55 సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 11. మార్చిలో ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో వైసీపీ, టీడీపీ, బీజేపీ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తమ స్థానం తో పాటుగా మరో రెండు స్థానాలను తమ ఖాతాలో వేసుకోనుంది. దీంతో ప్రస్తుతం 9గా ఉన్న వైసీపీ బలం 11కి చేరనుంది. టీడీపీకి ప్రాతినిధ్యం ఉండదు.

దీంతో..రాజ్యసభలో తొలి నాలుగు అతి పెద్ద పార్టీల్లో వైసీపీ చేరనుంది. నిర్ణయాలు బిల్లుల ఆమోదంలో కీలకం కానుంది. వైసీపీ అటు ఎన్డీఏ, ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉంటోంది. టీడీపీ, జనసేనతో బీజేపీ కలిస్తే ఇక జగన్ పార్టీ నుంచి రాజ్యసభలో మద్దతు బీజేపీ కూటమికి ఉంటుందా లేదా అనేది సందేహమే. ఇండియా కూటమి వైపు జగన్ మొగ్గు చూపే అవకాశం లేదు. ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఫలితాలు ఎలా ఉన్నా రాజ్యసభలో మాత్రం వైసీపీ సంఖ్య బలంలో మార్పు ఉండదు. అసెంబ్లీలో ప్రస్తుత సంఖ్య బలం ఆధారంగానే రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాజ్యసభలో సమీకరణాలు ఇప్పుడు పొత్తుల అంశంలో ప్రభావం చూపే అవకాశం ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. ఇక ఏపీలో ఎవరు ఎవరితో కలుస్తారు రాజ్యసభ లో వైసీపీ నిర్ణయాలు ఎలా ఉంటాయనేది ఆసక్తి కర అంశంగా మారుతోంది.

# నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

## పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం





మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷-గ్గ÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఓడ్కా పెగ్గేసి పడుకోండి.

మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

# అభిమానులే నా హృదయ స్పందన

# నటి నయనతార మనోగతం



దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది.'అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక ?స్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని నయనతార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నయనతార..'జవాన్' చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి అక్కడ కూడా భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం నయనతార తమిళంలో అన్నపూరాణి, టెస్ట్, మన్ననగట్టి సిన్స్ 1960 చిత్రాల్లో నటిస్తున్నది.

# రెండేళ్ల కష్టమే ..మా డెవిల్


## హీరో నందమూరి కళ్యాణ్ రామ్




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా ప్దదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మోహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు. మా ఆర్ట్ డైరెక్టర్ గాంధీగారు ఎక్సలెంట్ సెట్ వేశారు. నా సినిమాల్లో 'డెవిల్' బెస్ట్ సెట్స్‌తో చేశాం. వెంకట్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్సులను అద్భుతంగా చేశారు. ఎడిటర్ తమ్మిరాజుగారితో 'పటాస్' నుంచి మంచి అనుబంధం ఉంది. ఇప్పటికీ అదే అనుబంధం కొనసాగుతోంది. మా కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ చాలా రీసెర్చ్ చేసి సినిమాలో కొత్త ఫీల్‌ను తీసుకొచ్చారు. కాస్ట్యూమ్స్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. ప్రతీ సీన్ కొత్తగా అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే షఫీగారు చాలా ముఖ్యమైన పాత్రలో నటించారు. ఇంకా సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ సహా అందరికీ థాంక్స్. హర్షవర్ధన్ సంగీతం ఎలా ఇస్తారోనని అనుకున్నాను. ఎందుకంటే ఈ సినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ మెయిన్ పిల్లర్ హర్ష ఎలా ఇస్తాడోనని అనుకున్నాను. అయితే దర్శక నిర్మాత అభిషేక్ గారు నమ్మకంతో ముందుకెళ్దామని నాకు చెప్పారు. యానిమల్‌తోనూ తను మరో సక్సెస్ కొట్టారు.. తనకు థాంక్స్. శ్రీకాంత్ విస్సా చాలా మంచి కథను అందించారు. త్వరలో 'డెవిల్ 2' కూడా ఉంటుంది. కారైకుడిలో 'డెవిల్' షూట్ చేస్తున్నప్పుడు శ్రీకాంత్ 'డెవిల్ 2' ఐడియా చెప్పారు. నాకు బాగా నచ్చిందని అన్నారు.

# సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

## కుర్చీ మడతపెట్టి..పాట సూపర్



టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది.

ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.

# అమీర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్


## - 3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరే ని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిస్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది. ఆ తర్వాత వారి ప్రేమను పెద్దవాళ్లకి తెలియజేయడం.. ఇరు ఫ్యామిలీ మెంబర్స్ వారి పెళ్లికి అంగీకరించడం వంటివి చకచకా జరిగిపోయాయి.

# బింబిసారతో పోల్చుకుంటే...

## - డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?




టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది. సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడాని పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమీందారు కూతురు విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, ఆదివారం 31, డిసెంబర్ 2023



# రాష్ట్రం నుండి సోనియా పోటీ చేస్తే కాంగ్రెస్ మరింత బలపడనుందా.?

**- సోనియా పోటీపై చేసిన తీర్మాణంపై అధిష్టానం స్పందనేది.?**

**- పోటీ చేసే స్థానంపై రకరకాల ఉహగానాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నుండి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని ఆహ్వానిస్తు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. ఆ తీర్మారాన్ని పార్టీ హైకమాండ్ కు పంపినను ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. సోనియా పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత రాలేదు. అయితే పైనుంచి అలాంటి సూచనలు ఏవీ లేకపోతే ఇక్కడ తీర్మానం చేయాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ హైకమాండ్ ఏదో ప్లాన్ లో ఉందన్న సంకేతాలు వస్తున్నాయి. కాంగ్రెస్ అలా తీర్మానం చేయగానే సోనియా పోటీ చేయబోయే స్థానంపై విస్తృత ప్రచారం జరుగుతోంది. మెదక్ నుంచి అని, మల్కాజిగిరి నుంచి అని రకరకాల వార్తలు గుప్పుమంటున్నాయి. సోనియా గాంధీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఎక్కువ మంది మెదక్ నుంచి పోటీ చేస్తారని అనుకుంటారు. ఎందుకంటే గతంలో ఇందిరాగాంధీ మెదక్ నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ మెదక్ లో కాంగ్రెస్ అంత బలంగా లేదు. సిద్దిపేటలో ఆ పార్టీ భారీ మెజార్టీ వస్తుంది. అది పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపుతుంది. మల్కాజిగిరి సేఫ్ సీటన్న విశ్లేషణ కూడా ప్రారంభమయింది. రేవంత్ రెడ్డి అక్కడ నుంచి ఎంపీగా గెలిచారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఉంటారు. అయితే కాంగ్రెస్ వ్యూహకర్తల ఆలోచన వేరుగా ఉందని ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేసే అంశంపై ఆ పార్టీ వర్గాలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఎన్నికల్లో ఖమ్మం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజవకర్గాల్లో భారీ మెజార్టీలతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. ఏడు నియోజకవర్గాలు కలుపుకుంటే లక్షల్లోనే మెజార్టీ ఉంటుంది. ముఖ్యనేతలంతా పార్టీని వీడిన తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడింది. బీజేపీ ఉనికే లేదు, అందుకే ఖమ్మం లో పోటీ చేసే అంశంపైనా ఆలోచిస్తున్నారని విశ్వాసనీయ సమాచారం.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట అధికారులు వినలేదా.?

**- దరఖాస్తు ఫారాలు అందుబాటులో లేక ప్రజలకు ఇబ్బంది**

**- ఉచితంగా ఇవ్వవలసిన దరఖాస్తు ఫారాలు 30 నుంచి 50 రూపాయల వరకు బ్లాక్ మార్కెట్స్**

**- ఉచితంగా ఇస్తా అన్న దరఖాస్తు ఫారాలు అధికారులు అందుబాటులో ఉంచుకోలేదు.?**

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలను ప్రవేశపెడతామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టారు. తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన తరువాత 10 లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మరి మిగతా గ్యారెంటీలకై దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారాలను అధికారులు ఉచితంగా అందజేస్తారని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన ఎక్కడ కూడా అధికారులు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచుకోలేక ప్రజలకు ఎక్కడ ఉచితంగా ఇచ్చిన దాఖలాలు లేవు, ఇది అదునుగా జిరాక్స్ సెంటర్లో మీసేవ సెంటర్లలో ఒక్కో జిరాక్స్ దరఖాస్తు ఫారానికి 30 నుంచి 50 రూపాయలు ప్రజల దగ్గరికి వెళ్లి కొంతమంది దళారులు దరఖాస్తు ఫారాలను బ్లాక్ మార్కెట్లో అమ్మి సొమ్ము చేసుకున్నారని, ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తు ఫారాలను ఇస్తామని ప్రజలకు ఇవ్వకపోవడంతో ఏమి చేయాలో తెలియక డబ్బులు పెట్టి దరఖాస్తు ఫారాలు కొనుక్కున్నామని స్థానికులు తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు ఉచిత ఫారాలు అందిస్తారని ప్రభుత్వం ప్రకటించిన అధికారులు ప్రజలకు ఉచిత ఫారాలు అందించకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. దరఖాస్తు ఫారాలు కూడా పూర్తి సమాచారం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, హైదరాబాద్ పట్టణంలో టాక్సీ డ్రైవర్లుగా జీవనం గడిపేవారు చాలామంది ఉన్నారని వారు తమ పొట్ట నింపుకోవడం కోసం టాక్సీవాలా జరుపుకుంటున్నామని ఇప్పుడు మా పేరు మీద కారు ఉన్నంత మాత్రాన మాకు ప్రభుత్వ పథకాలు ఏమీ రావు అని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము అధికారులు సొంత ఇల్లు సొంత కారు వున్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు రాకుండా చూడాలని కారు ఉన్నంత మాత్రాన పథకాలు రావా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పొట్టకూటి కోసం టాక్సీ డ్రైవర్లుగా పని చేసుకుంటూ భార్యాబిడ్డలను పోషిస్తున్న మాలాంటి బడుగు బలహీనులకు కారు ఉన్నంత మాత్రాన ప్రభుత్వ పథకాలకు మేము అర్హులము కామా, టాక్సీ డ్రైవర్లుగా జీవనం గడిపే మాకు ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని అన్నారు. ఉప్పల్ సర్కిల్లో రామంతపూర్ డివిజన్లో మల్టీప్లెక్స్ ఫంక్షన్ హాల్లో దరఖాస్తు ఫారాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డామని ప్రభుత్వం ఉచితంగా ఇస్తామన్న ఫారాలు 30 నుంచి 50 రూపాయలకు అమ్ముకుంటున్న అధికారులు వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉచితంగా ఫారాలను అందించాలని స్థానికులు కోరారు. చధాలా ప్రాంతాల్లో ప్రజలకు దరఖాస్తు ఫారాలు ప్రభుత్వం అందించకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డారని, ప్రభుత్వం ప్రత్యేక చొరవతో దరఖాస్తు ఫారాలను అందించాలని కోరారు.



# ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం

**- ప్రధాని మోదీకి జనసేనాని పవన్ లేఖ**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించాలని తన 5 పేజీల లేఖలో పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోందని మండిపడ్డారు. 'వైసీపీ పాలనలో భూ సేకరణ పేరిట రూ.32,141 కోట్లు దుర్వినియోగం చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సైతం లబ్ధిదారులకు పూర్తిగా ఇవ్వలేదు. 6.68 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తైతే 86,984 మందికే ఇళ్లు ఇచ్చారు. వీటన్నింటిపైనా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి.' అని లేఖలో కోరారు.

### - లేఖలో ముఖ్యాంశాలు

పేదలకు సంబంధించి ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టు వ్యయం రూ.1,75,421 కోట్లు అయితే, ప్రభుత్వం మాత్రం రూ.91,503 కోట్లుగా చెబుతోంది. ఈ అంశంలో అనేక సందేహాలున్నాయి. ఇళ్ల విషయంలో ప్రభుత్వం పేదలను మోసం చేయడమే కాకుండా, ప్రజాధనాన్ని పూర్తిగా దోపిడీ చేసినట్లుగా కనిపిస్తోంది.లి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'పేదలందరికీ ఇళ్లు' పథకం పేరుతో 30 లక్షల గృహాలు నిర్మిస్తామని చెప్పింది. 29,51,858 మంది మహిళల పేరుతో స్థలాలను ఇవ్వాలని నిర్ణయించారు. అయితే వాస్తవంలో 21.87,985 మందికే పట్టాలకు లబ్ధిదారులను గుర్తించారు.లి మొదట చెప్పినట్లుగా 30 లక్షల గృహాలను నిర్మించకుండా కేవలం 17,005 జగనన్న లే అవుట్లలో కేవలం 12,09,022 ఇళ్ల స్థలాలు మాత్రమే ఇచ్చారు. ఈ మొత్తం పథకంలో ప్రజాధనం భారీగా పక్కదారి పట్టించింది. పథకం పేరుతో వైసీపీ నాయకులు భారీగా లాభపడ్డారు.లి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పేదలందరికీ ఇళ్లు పథకంలో కేంద్ర ప్రభుత్వ గృహ స్కీంలను కలిపేసింది. పీఎంఏవై (అర్బన్, రూరల్), జేజేఎం, ఎంజీఎన్ఆర్ఈజీపీ, ఎస్బీఎం తదితర కేంద్ర పథకాల నిధులను ఇష్టానుసారం కలిపేసి ఆ నిధులను వైసీపీ పథకానికి వాడుకున్నారు. లి పేదలందరికీ ఇళ్లు పథకం నిర్వహణ ప్రక్రియలో వైసీపీ ప్రభుత్వం తేదీల వారీగా ఇలా చేసింది. మే 29, 2021 30 లక్షల ఇళ్ల స్థలాలను పేదలకు అందిస్తామన్నారు. జూన్ 10, 2021 30.76 లక్షల ఇళ్ల స్థలాలను అందించేందుకు 68,381 ఎకరాల భూమిని సేకరించారు. నీతి ఆయోగ్ కు ఇచ్చిన సమాచారం ప్రకారం 28.30 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు.లి మార్చి 17, 2022 30.76 లక్షల ఇళ్ల స్థలాలు. దీని కోసం 71,811 ఎకరాల భూమి సేకరణ. మార్కెట్ విలువ ప్రకారం రూ.25 వేల కోట్లతో సేకరించారు. మే 29, 2022 30 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ అని, నవంబరు 9, 2022 30.20 లక్షల ఇళ్ల స్థలాలను పంపిణీ అని గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రకటించారు.లి



డిసెంబరు 30, 2022న 21.26 లక్షల లబ్ధిదారుల కోసం చేస్తామన్న ఖర్చు రూ. 53,296 కోట్లు. ఇళ్ల స్థలాల పట్టాలు మొత్తం 30.76 లక్షలు. దీని కోసం పెట్టిన మొత్తం ఖర్చు రూ.75,670.05 కోట్లు.లి ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 12, 2023న 5 లక్షల ఇళ్లకు గృహప్రవేశం అంటూ ఇచ్చిన పత్రికా ప్రకటనలో దీని కోసం రూ.56,102 కోట్లు భూ సేకరణ కోసం ఖర్చు చేసినట్లు పేర్కొంది. మొదట చెప్పిన లెక్కకు దీనికి చాలా వ్యత్యాసం ఉంది.లి మొదట్లో కేవలం భూ సేకరణ కోసం రూ.35,151 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పిన లెక్కకు, పత్రికా ప్రకటనలో చెప్పిన లెక్కకు చాలా తేడా ఉంది. రాష్ట్ర బడ్జెట్ లో రూ.23,106.85 కోట్ల మేర కేటాయించి, వ్యయం చేసింది మాత్రం కేవలం రూ.11,358.87 కోట్లు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై (అర్బన్) పథకం ద్వారా రాష్ట్రానికి విడుదల చేసింది రూ.14,366.08 కోట్లు.లి మొత్తం పథకంలోని అన్ని విషయాలను గమనించి ఈ పథకం అమలు తీరుపై సీబీఐతో పాటు ఈడీ విచారణ చేపడితే పేదల గృహ నిర్మాణ పథకంలో చోటు చేసుకున్న మరింత లోతైన అవినీతి బయటపడే అవకాశం ఉంది. అని పవన్ కల్యాణ్ మోదీకి లేఖలో వివరించారు.

# కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ దృష్టి

**- ప్రత్యేక అథారిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రులు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేక అథారిటీలు ఏర్పాటు చేస్తూంటారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం కావడంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఉనికిలోకి వచ్చింది. దీనికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ అథారిటీకి వెంటనే స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. మౌళిక వసతులు, విద్యా, ఆరోగ్య రంగాల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం, యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు వంటి ప్రోగ్రామ్‌లను ఇక్కడ ప్రత్యేకంగా చేపట్టనున్నారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి వికారాబాద్ జిల్లా కొడంగల్‌ను ప్రధాన కేంద్రంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, వికారాబాద్ యొక్క మొత్తం నియంత్రణలో పనిచేయడానికి.. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయడానికి, ప్రాంత అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల కలయిక కోసం ప్రణాళికలను రచిస్తుంది.

### కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ విధులు

- సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్లు, నీటి సరఫరా పథకాలు, విద్యుద్దీకరణ, వీధి దీపాలు వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల పనులు/పథకాలు చేపట్టడం.
- ఉత్పాదకత పెంపుదల కోసం వినూత్న జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడం, నైపుణ్యాన్ని పెంచే స్థాయికి అనుసంధానించబడిన ఉపాధి కల్పన కార్యకలాపాలకు శిక్షణ ఇవ్వడం.
- ఆరోగ్యం వంటి సామాజిక అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన,
- కావలసిన లక్ష్యాలను సాధించడానికి విద్య మొదలైనవి.
- నేల, భూగర్భ జలాలు వంటి అన్ని సహజ వనరులను వాంఛనీయ స్థాయిలకు సమర్థవంతంగా ఉపయోగించడం.
- స్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి నీటి సంరక్షణ పనులు/పథకాలను చేపట్టడం.
- అనువైన పరిశ్రమలను ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించడం మరియు ప్రోత్సహించడం.

కొడంగల్ నియోజకవర్గానికి రేవంత్ రెడ్డి మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఆయన ఇంతకు ముందు వరకూ ప్రతీ సారి ప్రతిపక్షంలోనే ఉన్నారు. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు.. తర్వాత ఉద్యమ సమయంలోనూ ప్రతిపక్షంలోనే ఉన్నారు. ఈ కారణంకా భారీ అభివృద్ధి చేపట్టలేకపోయారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బస్ డిపో సహా అనేక పనులు చేయించారు. చాలా వరకూ సొంత నిధులతో కొడంగల్ ను అభివృద్ధి చేయించారు. ఇప్పుడు నేరుగా ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ ను పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అథారిటీ ద్వారా ప్రజలు కోరుకున్న అభివృద్ధిని చేయగలనని ఆయన భావిస్తున్నారు.

# అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలు తీర్చే బాధ్యత టీడీపీది

**- భరోసా ఇచ్చిన చంద్రబాబు**



**కుప్పం (ప్రశ్న న్యూస్)** అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు తీర్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ సమస్యలను మ్యానిఫెస్టోలో పెట్టి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీలు రోడ్డు ఎక్కినా ప్రభుత్వం లెక్క పెట్టక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశమేనన్నారు.

### సమస్యలు చెప్పుకున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలు

కుప్పంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడోవ రోజు పర్యటించారు. మూడో రోజు పర్యటనలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కుప్పంకు వెళ్తున్న చంద్రబాబుకు అంగన్‌వాడీలు తమ సమస్యలు చెప్పారు. వారితో కలిసి అంగన్‌వాడీ ధర్నా కేంద్రంకు చేరుకున్న చంద్రబాబు వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలకు చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తప్పకుండా అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తాంమని హామీ ఇచ్చారు.. దాదాపు 19 రోజులుగా అంగన్‌వాడీలు రోడ్డు ఎక్కినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణంమని ఆయన మండిపడ్డారు.. ప్రభుత్వ ఉద్యోగులందరికి న్యాయం చేసినా పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం టిడిపి పార్టియేనని, టిడిపి అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను మ్యానిఫెస్టోలో పెట్టి పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు

### వంద రోజుల్లో ఇంటికి పోనున్న వైసీపీ ప్రభుత్వం

కేవలం 100 రోజులు మాత్రమే ఉందని, వంద రోజుల్లో వైసీపీ ప్రభుత్వంను ఇంటికి పంపే బాధ్యతను అందరూ తీసుకోవాలన్నారు. కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకం ఎక్కవ అయ్యి పోతుందని, వైసీపి నాయకుల దౌర్జన్యాలకు టిడిపి భయపడదని స్పష్టం చేశారు. వైసీపి ప్రభుత్వంకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని చంద్రబాబు హెచ్చరించారు.. టిడిపి అధికారంలోకి రాగానే వైసీపి గూండాలను ఎవరిని వదిలి పెట్టంమని, వైసీపి నేతలు చేసిన అరాచకాలకు కచ్చితంగా శిక్ష పడేలా చేస్తానని చంద్రబాబు హెచ్చరించారు.

### మూడో రోజు బిజీగా చంద్రబాబు

ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం పీఈఎస్ వైద్య కళాశాల సమీపంలో కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైకాపాను గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని అనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఉత్సాహాన్ని చూస్తున్నా. 35 ఏళ్లలో చేసిన అభివృద్ధి కంటే రాబోయే రోజుల్లో కుప్పం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా. గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేస్తాం. లక్ష మెజారిటీ ఇచ్చి కుప్పం స్థాయిని మరోసారి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588